ప్రపంచ సామ్రాజ్యంలో ఓ బిందువు
ధూళాకంబైన్స్
హిమబిందు
కలర్
ఆంధ్రా: విజేత పిక్చర్స్

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA — Regd. No. HBD 231—Licenced to Post Without Prepayment. — హైదరాబాదు - విజయవాడ — 17-12-1981 — సంపుటం 68 — సంచిక 254 — పుటలు 8 — వెల: 50 పైసలు — HYDERABAD EDITION

I.T.I. కోర్సుకు ప్రయివేటు కోచింగ్
ఈ దిగువ ట్రేడులకు వారల్ లేదా పోస్టల్ కోచింగ్ ద్వారా శిక్షణ యివ్వబడును.
1. ఫిట్టర్, 2. వెల్డర్, 3. డ్రాఫ్ట్స్‌మన్ సివిల్/మెకానికల్ 4. మోటార్ మెకానిక్.
దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టసుల కోసం రు. 5/— M.O. లేదా D.D. ద్వారా పంపండి. రాత్రి క్లాసులుకూడాకలవు. ఇతర వివరములకు:
ఇండియన్ I. T. I.
కొరిటిపాడు, గుంటూరు-7. ఫోన్: 25770

★ భర్తల బలవంతం

పశ్చిమ జర్మనీలోని స్త్రీల మహిళా హక్కుల సంఘం వారు భర్తల బలవంతం వలన స్త్రీలు ఎంత మేరకు లైంగిక కార్యకలాపాల్లో పాల్గొంటున్నదీ విచారిస్తున్నారు. ఈ బలవంతంలో బెదిరింపులు హింసాకాండలు కూడా వుంటున్నాయని వీరు తెలియచేశారు. వివాహమనే పేరులో స్త్రీలు భర్తల బలవంతానికి గురి కాకుండా కాపాడేందుకు తగిన చట్టాలను తీసుకు రావడానికి యీ సంఘం వారు ప్రయత్నిస్తున్నారు. వివాహం పట్టు వున్న కొన్ని అనవసరాలతో భార్యలంటే కేవలం శారీరక సుఖం అందించే వారని భావిస్తూ భర్తలు తమ బాకీని వసూలు చేసుకొంటున్నారని వీరు ఆరోపించారు. పశ్చిమ జర్మనీలో ప్రస్తుతం అమలులో వున్న చట్టాల ప్రకారం నేరాన భంగాలను తీవ్రమైన నేరాలుగా పరిగణిస్తున్నారు. అయితే నేరాన భంగానికి పాల్పడిన వ్యక్తి భర్త అయితే యీ చట్టం చెల్లదు. క్రొత్తగా తీసుకొస్తున్న చట్టాల వలన వైవాహిక జీవితం విచ్ఛిన్న మయ్యే ప్రమాదం వుందని కొందరు పొమ్మిస్తున్నారు. అయితే బలవంతపు శృంగారంలో వివాహమనే పదానికి అర్థం లేకుండా పోతున్నదని వీరికి బదులు చెబుతున్నారు. (గ్లోబల్)

★ అంగవైకల్యం తెచ్చిన బాధ్యర్యం

అవయవ లోపం ఉన్న పిల్లలు పుట్టకపోతే నయం. ఆబన్మాంతం తలిదండ్రులకు ఆపిల్లల వల్ల మనో వ్యథ తప్ప వేరేవిధమైన ఆనందం ఉండదు.

అమెరికాలో టెక్సాసు నగరంలో జాకీ స్కేల్స్ అనే ఆవిడ వారుసు అయి ఉండగా జర్మన్ మీజిల్సు అనే తడవర లేదా పొంగు అనే వ్యాధి వచ్చింది. వారు సేవ డాక్టర్లు దీనిని పట్టించుకోలేదు. కడుపులో ఉన్న తల్లికి ఇటువంటి వ్యాధి సోకితే పుట్టబోయే శిశువుకి విపరీత పుట్టం కలుగుతుంది. అటువంటి సంతానం కనడం కంటె అంతమొందించడమే మేలు. వీరో కర్మం చాలక ఆమె మగబిడ్డనాని ప్రసవించింది. ఆపిల్లవానికి ఫ్రాన్సిస్ అనిపేరు పెట్టింది కాని ఏం లాభం ఫ్రాన్సిస్ పుట్టుకతోనే లోపభూయిష్టమైన అవయవాలతో పుట్టాడు. జాకీ ప్రభుత్వంపై కేసు పెట్టింది. పస్తుతం హోరం ఇమ్మంది. టెక్సాసిఅస్టిన్ నగరంలోని న్యాయవాది తీర్పు చెబుతూ వాయాసేవ డాక్టర్లు పొంగు వ్యాధి సోకిన జాకీ గర్భవతిగా వున్నప్పుడు సరిగా చూడలేదని తీర్పు చెబుతూ ఫ్రాన్సిస్‌కి 625,000 డాలర్లు నష్టపరిహారం చెల్లించవలసిందిగా తీర్పు చెప్పారు.

★ అంగవికలుల ఢిల్లీ యాత్ర

బెంబాయి, డిసెంబరు 16:

మూడు చక్రాల సైకిళ్లపై ఢిల్లీకి ఇద్దరు అంగవికలురు బయలుదేరారు. జనవరి 10 నాటికి అక్కడకు చేరుకోవాలని సంకల్పించుకున్నారు. వీరి పేర్లు దిలీప్ భగవాన్, దీపక్ చౌహాన్. వీరిలో దిలీప్ జన్మతా లోగి. దీపక్ ఒక రైలు ప్రమాదంలో కాళ్లు పోగొట్టుకున్నాడు. నాగపూర్ నుండి ఆంధ్రప్రదేశ్, యు. పి. ల గుండా రోజుకు 60 కి.మీ. చొప్పున ప్రయాణిస్తామని చెప్పారు. మార్గమధ్యలో అయిదు క్లబ్బులు వారి బసకోసం ఏర్పాటు చేస్తున్నాయి. ఢిల్లీ చేరగానే ప్రధాని గాంధిని కలుసుకుంటారు.

★ ఢిల్లీలో ఆదర్శ సామూహిక వివాహాలు

కలకత్తా, డిసెంబరు 16:

పరకట్న దురాచారాలకు వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ (ఇం) ఒక ఉద్యమం సాగిస్తున్నది. సంజయ్ జన్మదిన సందర్భంగా నిరాడంబరంగా కట్నకానుకలు లేకుండా ఇక్కడ ఆదర్శవివాహాలు జరిగినవి. 12 జంటలు దండలు మార్చుకున్నారు.

"బంగారం కాదు పెళ్లయం, డబ్బు కాదు వివాహం, కట్నం కాదు గౌరవం — ఇదే దాంపత్య జీవిత లక్ష్యాలు అని శుభ లేఖలపై వ్రాసి వున్నది.

సాలిడారిటీ కేంద్రంపై దాడులు

పోలాండ్‌లో రష్యా జోక్యం

పెక్కుచోట్ల సైన్యంతో కార్మికుల సంఘర్షణ

వియన్నా, డిసెంబరు 16

రష్యా రవాణా విమానాలు నేడు పోలాండ్‌లో దిగాయి. సాలిడారిటీకి కంచుకోట అయిన గడన్‌స్క్‌లోకి పోలాండ్ సైనికులు టాంకులు తొక్కుకుపోయారు. అక్కడ ఎదురు తిరిగిన యూనియన్ సమ్మెదారులను చెదిరేసేందుకు టాంకులను అక్కడికి పంపినట్లు తెలుస్తోంది.

లక్షలకొద్దీ కార్మికులకు సైనికులకు మధ్య ఘర్షణ జరిగిందని తెలుస్తోంది. అయితే అధికారులు మాత్రం అంతా ప్రశాంతంగా వున్నదంటున్నారు.

యూనియన్ నాయకుడు శ్రీ వాలెసా గొల్లన వీడ్చేశారని సైనిక ప్రభుత్వం ప్రకటించినట్లు వార్సానుండి అందిన వార్తలను బట్టి తెలుస్తోంది.

వార్సా పట్టణం మధ్యలో గుంపులు గుంపులుగా కనిపించిన జనంపై సైనికులు తుపాకులతో కాల్పులు జరుపడం చూచామని పోలిష్ శాస్త్రజ్ఞులు చెప్పారని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అధికారి చెప్పారు.

మరో తూర్పు ఐరోపా దేశరాజధానిలోని స్నేహితులనుండి తమకీ వార్త అందిందనీ, ఆస్నేహితులు పోలాండ్‌లోని శాస్త్రజ్ఞులతో టెలిఫోన్‌లో మాట్లాడారనీ అకాడమీ ఫారిన్ సెక్రెటరీ శ్రీ బర్ట్ టాండ్ బర్గ్ చెప్పారు.

పోలాండ్‌లో ప్రైవేట్ టెలిఫోన్లనీ బంద్ చేశారు. శాస్త్రజ్ఞుల టెలిఫోన్‌లను మాత్రమే కట్‌చేయలేదు. పోలిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సభ్యుల హోదావున్న శాస్త్రజ్ఞులు టెలిఫోన్‌లో మాట్లాడుతున్నారు.

వార్సాలోని తమ అకాడమీ భవనం నుండి చూచామని, సైనికులు జనంపై కాల్పులు జరిపారని శ్రీ గాండ్‌బర్గ్ చెప్పారు.

సెంట్రల్ భవనానికి వార్సా సెంట్రల్ రైల్వేకు మధ్య జనంపై సైనికులు కాల్పులు జరిపారని, అయితే ఎంతమంది చనిపోయారో చెప్పజాలమని విద్యార్థులు విశ్వవిద్యాలయం టీచర్లు సాలిడారిటీ సభ్యులు సైనికులతో ఘర్షణ పడ్డారని శాస్త్రజ్ఞులు చెప్పారని శ్రీ టాండ్‌బర్గ్ వెల్లడించారు.

గడన్‌స్క్‌లోని లెనిన్‌షిప్‌యార్డులోని వార్తా పలుకల వున్న అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ ఫ్యాక్టరీని, స్టెల్‌సియాలోని కొవిగ్రుపులను సాలిడారిటీ సభ్యులు, వారి కుటుంబాలవారు, పలువురు కేథలిక్ మత గురువులు ఆక్రమించుకున్నారని కూడా శాస్త్రజ్ఞులు తెలియజేశారు.

సైనికులు వచ్చి పనులు చేయకుండా చూచేందుకు గాను పనులు జరిగే కొన్ని చోట్లకు వెళ్లవలసి సాలిడారిటీ సభ్యులు మండు పాకలలను కూడా పెట్టారట.

వార్సా ఫ్యాక్టరీలో గడన్‌స్క్ నౌకా నిర్మాణ కేంద్రాలలో కార్మికుల సమ్మెలను భగ్నం చేసేందుకు సైనికులను వినియోగిస్తున్నట్లు వేటి తెల్లవారు జామున పోలాండ్‌నుండి లుక్కడకు అందిన వార్తలను బట్టి తెలుస్తోంది.

సమ్మె నాయకులను నిర్బంధంలోకి తీసుకువేయడానికి సైనికులు కర్ఫ్యూ సమయంలో కర్మాగారాలపై దాడులు జరుపుతున్నారని, యింతవరకు 5050 మందిని అరెస్టుచేశారని వార్తలు తెలుపుతున్నాయి.

[illegible] పోలాండ్‌లో సైనిక పాలన విధించబడింది.

పోలాండ్ అంతటా సమ్మెలు జరుగుతున్నాయని, వారాంతపు పుట్టు ప్రక్కల యితర పట్టణాలలో పెద్దా ఎత్తున సైనికపటాలాలు కదులుతున్నాయని తెలుస్తోంది.

వార్సాలో రోడ్లపై అడ్డంకులు పెట్టడం జరిగింది. ప్రజలలో ఏమి జరుగుతుందోనని ఆతురత కనిపిస్తోందని తెలుస్తోంది.

సాలిడారిటీ యిప్పటికీ నామమాత్రపు సిబ్బందితో నడుస్తోంది.

సైనిక శాసనం క్రింద ప్రీ ట్రేడ్ యూనియన్ ఉద్యమం పని చేయడాన్ని నిషేధించి ఉన్నారు.

సార్వత్రిక సమ్మెకు సాలిడారిటీ ఆదేశం

సైనిక కుట్రను, చిరుంత్రుత్వాన్ని విరమించి, సార్వత్రిక సమ్మె జరుపవలసిందిగా సాలిడారిటీ కార్మిక సంఘం పోలాండ్ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఆ ప్రకటన ప్రతిని పోలాండునుంచి వచ్చిన ప్రయాణీకులు చూపించారు. తాత్కాలిక పోలిష్ సమ్మె కమిటీ పేరుతో ఈ ప్రకటన చేయబడింది. సైన్యం చర్యతో ప్రభుత్వానికి సాలిడారిటీకి మధ్య వ్యవధి భగ్నమయిందని అందులో తెలుపబడింది.

రష్యా తన సైన్యాన్ని పోలాండుకు పంపకుండా పాశ్చాత్య దేశాలు వత్తిడి తేవాలని సాలిడారిటీ నాయకుడు శ్రీ మిరోస్లా

(శేష పేజీ చూడుడు)

కలైడోస్కోప్

"వెయ్యి రూపాయలు పన్ను కట్టకుండా వుండేందుకు పదిహేనొందలు లంచాలకు అయ్యేట్టుగా వుందని - పన్ను కట్టేశాను!"

పోలీసు వార్తలకు ఆంక్షలు తగవు

హైదరాబాదు, డిసెంబరు 16:

పత్రికలకు పోలీసు అధికారులు సమాచారం ఇవ్వడంపై నిర్బంధాలు తొలగిపోవాలని పోలీసు—పత్రికల అనే అంశంపై మూడు రోజుల పాటు జరిగిన సదస్సు ఆభిప్రాయ పడింది.

శ్రీపల్లభాయి పటేల్ జాతీయ పోలీసు అకాడమీ ఏర్పాటు చేసిన ఈ సదస్సు నేడు ముగిసింది.

ప్రధానమైన కేసుల దర్యాప్తుకు భంగం కలిగించి, ప్రభుత్వానికి దేశ భద్రతకు ప్రమాదకరంగా పరిణమించే సమాచారం తప్ప మిగతా సమాచారమంతా నిరాటంకంగా స్వేచ్ఛగా పోలీసులు పత్రికలకు [illegible] అభిప్రాయం ఈ సదస్సులో వెల్లడయింది.

పోలీసు వ్యవస్థ పనిలో రాజకీయవాదుల జోక్యం ఎక్కువయిపోతోందని, రాజకీయ వాదుల మద్దతుగలవారు పెద్ద పెద్దనేరాలు చేసి కూడా తప్పించుకుంటున్నారని, అయితే ప్రజలకు పోలీసులంటే భయపడడం అలవాటైందని సదస్సు భావించింది.

రాజకీయవాదుల జోక్యం, వత్తిడులకు తటుకున నిలబడే ధైర్యం అధికారులకు రక్షణ కల్పించేందుకు చిలగా పత్రికల ప్రజాభిప్రాయాన్ని మలచి మద్దతు ఇవ్వాలని కోరింది.

సెన్సార్ బోర్డులో సీనియర్ పోలీసు అధికారిని నియమించాలని, పోలీసులను దుర్మార్గులుగా చిత్రించే సినిమాలు ప్రదర్శన సదస్సు అనుమతించకుండా చూడాలని సూచించింది.

సదస్సు ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ, పోలీసులు పత్రికల మధ్య మంచి సంబంధాలు పెంపొందాల్సిన అవసరాన్ని ప్రెస్‌కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఎ. ఎస్. గ్రోవర్ ఖరారించారు. పోలీసులు, పత్రికలు సమాజ శ్రేయస్సుకోరి పని చేసే వారే నన్నారు. పత్రికలు వార్తలు తప్పుగా ప్రచురించినా, పోలీసు గోరంతలు కొండంతలు చేసి ఘన కార్యాలుగా చిత్రించినా పోలీసులు ప్రెస్ కౌన్సిల్ కు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఈ విషయంలో సంచలనాత్మకంగా వార్తలు ప్రచురించరాదన్నారు.

వాజ్‌పేయి స్వామి తగాదా

న్యూఢిల్లీ, డిసెంబరు 16:

లోక్‌సభలో నేడు శ్రీ అటల్ బిహారీ వాజపేయి [బిజెపి] డాక్టరు సుబ్రహ్మణ్య స్వామి [జనతా మధ్య సి ఐ ఎ ఏజంటు విషయమై తీవ్రవాగ్యుద్ధం చెలరేగగా కొద్ది క్షణాల పాటు సభలో స్తబ్ధత ఏర్పడింది.

కాంగ్రెసు [ఐ] సభ్యుడు శ్రీ కె. కే. తివారీ శ్రీ వాజపేయికి వ్యతిరేకంగా సభా హక్కుల తీర్మానం లేవనెత్తుతూ, శ్రీ వాజపేయి ఒక ఇంటర్వ్యూలో డాక్టరు సుబ్రహ్మణ్యస్వామిని సి. ఐ. ఎ. ఏజంటుగా పేర్కొన్నారని తెలుపగా స్పీకర్ తీర్మానాన్ని లోనికి స్వీకరించారు.

దీనిపై డాక్టరు స్వామి అభ్యంతరం చెప్పగా దీనివల్ల తమ పరువుప్రతిష్ఠలు దెబ్బతిన్నాయనీ అంటువల్ల సభ హక్కులు ఉల్లంఘనకు గురయినట్లు అనీ ఆరోపించారు. ఈ సంబంధించి శ్రీ వాజపేయి వచ్చి సాక్ష్యం ధారణ ఉన్నట్లు అయితే సభలో చెప్పవలసి కోరారు.

తాను ఎవరిని గురించి అయినా చెప్పి ఉన్నట్లయితే దాంకా బహిరంగంగా చెప్పేందుకు సిద్ధమని శ్రీ వాజపేయి స్పష్టం చేసినట్లు వార్తలు వచ్చాయి. డాక్టరు స్వామి తాను కొంత సేపు వారి ఆధారాలు చూపించగలరని కోరారు.

పార్లమెంటు ఉభయ సభల్లోనూ వాకౌట్

న్యూఢిల్లీ, డిసెంబరు 16:

కేరళలో రాష్ట్రపతి పాలన విధించినందుకు, ఇంతకాలం శాసనసభను సస్పెండ్ అని మేఏన్‌లో నుండినందుకు నిరసనగా ఒక్క డి. ఎం. కె. సభ్యులు తప్ప తక్కిన ప్రతిపక్ష సభ్యులంతా రాజ్యసభ నుంచి వాకౌట్ జరిపారు. రాష్ట్రపతి పాలనకు సంబంధించిన ప్రకటనను సభ ఆమోదించింది.

రాష్ట్రపతి పాలన ప్రకటనను రద్దు చేయాలంటూ ప్రతిపక్షాల తరపున శ్రీ కె.చంద్రజిత్, మార్క్సిస్టు పార్టీ ప్రతిపాదించిన తీర్మానాన్ని వాకౌట్ తరువాత సభ తిరస్కరించింది.

లోక్‌సభలో జీరోలో పాలిజనుంపై జరిగిన అత్యాచారాల పట్ల నిరసనగా, శ్రీ వాణిరాం బఫ్రీలో మరో ప్రజాస్వామ్య సోషలిస్టు పార్టీ సభ్యులు కొందరు వాకౌట్ చేశారు.

ఏలినవారికే కష్టమొస్తే ఎవరికి చెప్పుకోవాలి?

నెల్లూరు, డిసెంబరు 16:

ఏలినవారు అది చెయ్యాలి ఇది చెయ్యాలి అని జనం నినాదాలు చెయ్యడం పూరేంపులు జరపడం రివాజే. కాని ఏలినవారే పూరేంపు జరిపితే ఎంతగా వుండేదో!

నెల్లూరులో అక్షరాలా ఇదే జరిగింది.

పూరేంపు నెల్లూరు పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ శ్రీరాం మాలకొండయ్య నాయకత్వం వహించారు. 36 మంది కవులిలర్నూ అయిదు అనుసరించారు.

ముసిసిపాలిటికి జరిమానా పన్నులు అంతగా చెల్లించ ఉత్సాహంగా కట్టడంలేదు. సినిమా హాళ్లవారు నుంచీను. పైగా సినిమా హాళ్ల వారూ, వాణిజ్య పన్నుల శాఖవారూ కుమ్మక్కయితున్నారట కూడాను. ఇవన్నీ పనం అన్నవి కాళ్ళు. ఈ వాణిజ్య పన్నుల శాఖవారి అవినీతి నశించాలి వగైరా నినాదాలతో కవులిలర్లే చేశారు. ఈ అవినీతి పనుల వల్ల పడాలిసిన పన్నులు రాకుండా పోతున్నాయట.

సరిహద్దులలో పాకిస్తాన్ సైన్యం మోహరింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 16:

పాకిస్తాన్ సైన్యంలో చాలా పెద్ద భాగం భారత్—పాకిస్తాన్ సరిహద్దుల వెంట మోహరించబడిందన్న వార్తలను ప్రభుత్వం ఖండించింది. రక్షణ శాఖ మంత్రి శ్రీ జగజీవన్ లాల్ లోక్‌సభలో చెప్పారు. రక్షణ సన్నద్ధతకై ఉద్దేశించిన పథకాలు ఈపరిస్థితి దృష్ట్యా మారాయనడం జరిగినదని తెలిపారు.

శ్రీ వీరేంద్రపాటిల్ ప్రశ్నకు సమాధానమిస్తూ ఇటీవలి కొన్ని విమాన స్థావరాలు పిఏసి లో ఎక్కడికంటి అయినా ఎస్—16 విమానాల దాడికి గురికాగల స్థితిలో వున్నాయని సంగతి తెలుసున్నారు. పిఏసి విమానాలు సంపాదించుకున్న దృష్ట్యా ఆ పరిస్థితి దృష్ట్యా ఆ పరిస్థితి మారినట్లు తెలిపారు.

పాకిస్తాన్ ఎలక్ట్రానిక్ యుద్ధం సంబంధి శిక్షణను సమర్థం చేసుకున్నట్లు వెలువడినవార్తలు [illegible] దృష్టికి వచ్చినవని, వీటిని భారతదేశం అనుసరిస్తున్నదని అన్న విషయాలను నిరాకరించారు. ఈ సంబంధం జరుగుతోందని వివరించారు.

కులం, వాంతీయతత్వం రాష్ట్రానికి శనీ, యముడూ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, డిసెంబర్ 16.

ప్రాంతీయతత్వం, కులతత్వం రాష్ట్రాన్ని యమగండం, రాహుకాలం లాగా పీడిస్తున్నాయని ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య వేదన వెలిబుచ్చారు.

ప్రకాశం అభివృద్ధి అధ్యయనాల సంస్థ ఆధ్వర్యంలో పెట్టి శ్రీరాములు 30వ వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా హాజరవుతూ, ప్రాంతీయ తత్వం వల్ల రాష్ట్రం ప్రగతి బాగా కుంటుపడిందని అన్నారు. తెలుగువారికి అహంకారం ఎక్కువ. తగాదాలు ఎక్కువ. ఇతరులతో మర్యాదగా వుంటారు. తమలో తాము మాటుకు ఎడమొహం, పెడమొహంగా వుంటారు. ఈ అనైక్యతే అరిపనికి దారితీస్తున్నదని అన్నారు. ఈ అనైక్యత ఇతర రాష్ట్రాలలో లేదని చెప్పారు.

బడ్జెట్‌లో 70 శాతం విద్యుచ్ఛక్తి ఇరిగేషన్‌కు ఖర్చవుతున్నది. ఇతర జక్షిణాది రాష్ట్రాలకు ఇంత ఖర్చు లేదు. అయినా వనరులను సమర్థవంతంగా వాడుకోవడం వల్ల ఇతర దక్షిణాది రాష్ట్రాల వలెనున రాష్ట్రం పవర్ డ్రాస్ట్ తెచ్చుకోవలసిన అగత్యం ఏర్పడలేదని చెప్పారు.

రాష్ట్రంలో పరిశ్రమలను అన్ని జిల్లాలకు వికేంద్రీకరిస్తామని అన్నారు. త్వరలో మరో రెండు పెద్ద పరిశ్రమలు రాష్ట్రానికి రానున్నాయి. అందులో ఒకటి రక్షణ పరిశ్రమ. కాకినాడలో ప్రభుత్వ రంగంలో గాని, ప్రైవేట్‌రంగంలోగాని ఎరువుల పరిశ్రమ ఏర్పాటుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నామని అన్నారు.

ఇరుపక్షాల నుంచి కూలీలు రావద్దంటారు. రాకుంటే టక్కు ఫ్యాక్టరీ ఎలాగవుంది అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

కులతత్వం పోగొట్టాలని ఆయనసూచించారు. నేను రెడ్డి అని చాలామందికితెలియదు. ఒకరు నాది వెనుకబడ్డ కులమంటారు. వారోకడు మరోటి అంటారు. కులం పేరు చెప్పుకోకపోవడమే మంచిది. అని చెప్పారు.

రవాణామంత్రి శ్రీ రోశయ్య మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు ఆత్మార్పణవల్లనే భాషా రాష్ట్రానికు ప్రతిపత్తిక ఏర్పడిందని అన్నారు.

సీనియర్ మాజీ డైరెక్టర్ శ్రీ ఎస్.వి.ఎస్. శర్మ మొదట పొట్టి శ్రీరాములు స్మారకోపన్యాసం చేస్తూ, అహింసాసిద్ధాంతాన్ని బుద్ధుడు ప్రతిపాదించగా, మహాత్మాగాంధి విశ్వమంతా ప్రచారం చేశాడని, పొట్టి శ్రీరాములు దాన్ని త్రికరణ శుద్ధిగా ఆచరించి, అమరజీవియై ధ్రువతారగా నిలిచారని నివాళులు అర్పించారు. ఆయన ఆత్మత్యాగం వల్ల ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో ప్రగతి సమీక్షిస్తూ, తలసరి ఆదాయంలో 1970 లో 11వ స్థానంలో వుండగా, తరువాత 13వ స్థానానికి దిగజారిందని అన్నారు.

[illegible] రెడ్డి [illegible] అంటారు, [illegible] ఎక్కువగా పెంచలేదు. [illegible] లగ్గంలో [illegible] డైరెక్టర్ శ్రీ [illegible] సన్మానం చేశారు.

అప్రకటితులు, రసాభాస

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, డిసెంబరు 16:

ముఖ్యమంత్రి అనుమతం, అవగాహనా రాహిత్యం వలనాలనో పెట్టి శ్రీరాములు ప్రథమ స్మారకోపన్యాసం అర్థాంతరంగా నుంగిసింది.

ప్రకాశం అభివృద్ధి అధ్యయనాల సంస్థ అధ్వర్యంలో ప్రముఖ అర్థశాస్త్రవేత్త, సీనియర్ మాజీ డైరెక్టర్ శ్రీ ఎస్. వి ఎస్. శర్మ ఇక్కడి ప్రెస్ క్లబ్‌లో బుధవారం పొట్టి శ్రీరాములు స్మారకార్థం ఉపన్యసిస్తుండగా, ముఖ్యమంత్రి హాలులో [గంటన్నర ఆలస్యంగా] ప్రవేశించారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ సూత్రంలాగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ గత 25 ఏళ్లలో సాధించిన ప్రగతిని వివరిస్తూ, శ్రీ శర్మ గణాంకాలు పఠించారు. పారిశ్రామికీకరణలో దేశంలో మహారాష్ట్రం 9వ స్థానంలో వుందని చెప్పగా తన అధ్యక్షస్థానాన్ని కూడా అడేసిన ముఖ్యమంత్రి సభ నప్పుల మధ్య చదివించారు.

శ్రీ శర్మ ఆ తర్వాత అంతెలు సమయంలో రాష్ట్ర ప్రగతిని సమీక్షిస్తుండగా, ముఖ్యమంత్రి అసహనం ప్రకటించారు. శ్రీ శర్మ ఉపన్యాసం ఆపడానికి ఇం. కాంగ్రెసు కుడు శ్రీ ఉప్పులూరి వెంకట్రావు శర్మ ప్రయత్నించారు. ఇదేమీ గమనించని శ్రీ ఎస్. వి. ఎస్. శర్మ తన ధోరణిలో ఉపన్యాసం కొనసాగిస్తుండగా, ముఖ్యమంత్రి కోపంలో లేచి, ఆధ్యంతరం చెప్పారు. మీరు చెప్పే అంకెలన్ని మేము ఎలా లెక్కకడతాము? మా అధికారులు లేరా? కావాలంటే మారో వచ్చి పరిశీలించాలి అని శ్రీ అంజయ్య అన్నారు.

"రాష్ట్రం మొత్తమంతా ఒకటే ముఖ్యం మంత్రి ఇక్కడ నాంచి మేం అధికారులం కాదా? మేం వారులా? ముఖ్యమంత్రి మాకంటే గొప్పవారా? మేమంతా ఎవరు?" అని ప్రశ్నించారు.

(శేష పేజీ చూడుడు)



APPSC Advt. No.

ప్రకటన నెం. 27/81

ఏ. పి. సి. & హెచ్. ఆర్. ఇనిస్టిట్యూషన్స్ & ఎండోమెంట్సు (అడ్మినిస్ట్రేషన్) సర్వీసులో డైరెక్టు రిక్రూట్‌మెంట్ ద్వారా చేయబడు అసిస్టెంటు కమీషనర్ (ఎండోమెంట్సు) ఉద్యోగానికి (1 బాళి) షెడ్యూల్డ్ కులానకు చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు : ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో 3 సంవత్సరాలు తగ్గకుండ అడ్వకేట్లు పని చేసిన వారై వుండాలి.

గమనిక:— హిందూమతం గురించి తెలిసిన వ్యక్తులు మాత్రమే అర్హులు.

వయస్సు:— 1981 జూలై 1 నాటికి—45 సంవత్సరాలు.

జీతం స్కేలు:— రూ. 800—1450.

ముగింపు తేదీ : 10-1-1982

పూర్తి వివరాలు మరియు దరఖాస్తు ఫారమునకు అసిస్టెంట్ సెక్రటరీ, ఎ. పి. పబ్లిక్ సర్వీస్ కమీషన్, హైదరాబాదు వారికి చెల్లింపబడునట్లు రి. 17-12-1981 నాడు లేదా ఆపిదన పొందిన రూ. 4—50 విలువగల క్రాస్ చేయబడిన ఇండియన్ పోస్టల్ ఆర్డరును జతపర్చి వంపుతూ సెక్రటరీ ఎ. పి. పి. ఎస్. సి., హైదరాబాదువారికి వ్రాయవలెను. కమీషన్ ఆఫీసులోని కౌంటరులో రూ. 2—50 ను నగదుగా చెల్లించి ఉ. 11 గం. నుండి 1 గం. వరకు మ. 2 గం. నుండి సా. 4 గం. వరకు దరఖాస్తు ఫారములు పొందవచ్చును. కమీషన్ ఆఫీసులోని సేల్స్ కౌంటర్‌లో పోస్టల్ ఆర్డర్లు/బ్యాంకు డ్రాఫ్టులు అంగీకరించబడవు.

DIPR No. 1921/C2/Advt/81

APPSC Advt. No.

ప్రకటన నెం. 28/81

ఎ. పి. పోర్టు సర్వీసులో డైరెక్టు రిక్రూట్‌మెంటు ద్వారా చేయబడు పోర్టు ఆఫీసర్ ఉద్యోగానికి దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు: 1. క్రియాశీలక జాబితాలో చేరని విధంగా, ఇండియన్ నేవీలో కమాండర్ కాంపిటెన్సీ సర్టిఫికేటు గల్గి వుండుట తప్పనిసరి.

2. భారత ప్రభుత్వమునే లేదా లార్డ్ ఆఫ్ ట్రేడ్, లండన్‌చే ఇవ్వబడిన విదేశాలకు వెళ్ళ అర్హత విద్యు మాస్టర్స్ సర్టిఫికేటు గల్గి వుండి, పోర్టు ఆఫీసర్‌గా పని చేసి వుండుట తప్పనిసరి.

పైన (1) మరియు (2) లో తెలియచేసిన అర్హతలు గల్గిన వారు దరఖాస్తు పత్రాలలో, భారత ప్రభుత్వము లేదా లార్డ్ ఆఫ్ ట్రేడ్, లండన్‌చే ఇవ్వబడిన హోం ట్రేడు మాస్టర్స్ సర్టిఫికేటు గల్గి వుండి, హోం ట్రేడ్‌షిప్ యొక్క పోర్టు ఆఫీసర్‌గా పనిచేసి వున్నవారు సదరు హోదాకు మరియు అర్హులగుదురు.

వయస్సు: 1—7—1981 నాటికి— 40 సంవత్సరాలు.

జీతపు స్కేలు : రూ. 1500—60—2,100

ముగింపు తేదీ 10-1-1982

పూర్తి వివరాలు మరియు దరఖాస్తు ఫారమునకు అసిస్టెంట్ సెక్రటరీ, ఎ. పి. పబ్లిక్ సర్వీస్ కమీషన్, హైదరాబాదు వారికి చెల్లింపబడునట్లు రి. 17—12—1981 నాడు లేదా ఆపిదన పొందిన రూ. 4—50 విలువగల క్రాస్ చేయబడిన ఇండియన్ పోస్టల్ ఆర్డరును (లేదా) పంపుతూ సెక్రటరీ, ఎ. పి. పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారికి వ్రాయవలెను. కమీషన్ ఆఫీసులోని కౌంటరులో రూ. 2—50 ను నగదుగా చెల్లించి ఉ. 11 గం. నుండి 1 గం. వరకు మ. 2 గం. నుండి సా. 4 గం. వరకు కూడా పొందవచ్చును. కమీషన్ ఆఫీసులోని సేల్స్ కౌంటర్‌లో పోస్టల్ ఆర్డర్లు/బ్యాంకు డ్రాఫ్టులు అంగీకరించబడవు.

DIPR No. 1920/C2/Advt/81

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఎగ్జిక్యూటివు ఇంజనీరు ఆర్ అండ్ బి వారి కార్యాలయం,
ఆదిలాబాదు డివిజన్, నిర్మల్.

No. A2/8 93/Tolls/81—82 తేది: 10—12—1981.

ఆదిలాబాదు జిల్లా — ఆసిఫాబాదు — సిరిపూరు రోడ్డు యొక్క మైలు 3/5 నందు గల పెద్ద వాగుకి అడ్డంగా వున్న వంతెన పద్ద టోల్సు వసూలు అమ్మకం నోటిఫికేషన్

పైన తెల్పిన వంతెన వద్ద 1—2—1982 నుండి 31—3—1982 వరకు టోల్సు వసూలు చేసుకొనే హక్కును బహిరంగ టోల్సు చట్టం 1951 కేంద్రచట్టం 8 ఆఫ్ 1951) మరియు బహిరంగ టోల్సు లాస్ (Laws) చట్టం 1975 (ఆంధ్రప్రదేశ్ చట్టం 17 ఆఫ్ 1975) నిబంధనల ప్రకారం యీక్రింద పట్టికనందు చూపిన తేదీ మరియు సమయంలో బహిరంగవేలంలో అమ్మబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది. ఈ విషయంలో మీకెమైన సందేహములు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆర్. అండ్ బి, కాగజ్‌నగర్ వారి కార్యాలయం నుండి గాని, లేదా యీ క్రింద సంతకందారుని కార్యాలయం నుండిగాని వీలవినోజనైనా ఆఫీసు పనివేళలలో పొందవచ్చును.

ఆసక్తిగల పాటదారులు యీక్రింది పట్టికనందు చూపిన విధంగా రెవెన్యూ డిపార్టుమెంటు వారిచే జారీ చేయబడిన లంబిటేవరి మోతుబరి సర్టిఫికేటును, ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేటును దాఖలు పరచవలెను. ఇటువంటి మోతుబరి సర్టిఫికేటు, మరియు ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేటు (ఒరిజినల్ సరుకు)లో పాటుగా ధరావతు సొమ్ము రు. 1000 అను యీక్రింది సంతకందారునిపేర్న స్టేట్ బాంక్ ఆఫ్ హైదరాబాద్, నిర్మల్ బ్రాంచినందు చెల్లింపబడుచున్న డిమాండు డ్రాఫ్టు రూపంలో చెల్లించవలెను.

పాటదారుడు సెక్యూరిటీ డిపాజిట్ క్రింద ఈ దిగువ చూపిన విధంగా రెండు నెలల అద్దెను డిపాజిట్ చేయవలెను.

1. పాటదారుని పేర్న వేలం నిర్ణయమైన వెంటనే ఒక నెల అద్దె.
2. గుత్త ఒప్పందం కుదురుకొనే సమయంలో మరొక నెల గుత్త సొమ్ము.

1—2—1982 నుండి 31—3—1982 (రెండు నెలలు మాత్రం) వరకు టోల్సు వసూలు చేసికొనుటకై హక్కునకు వేలం చేయబడు వంతెన వివరాలు.

క్రమ సంఖ్య	వంతెన పేరు.	మోతుబరి సర్టిఫికేటు.	వేలం తేదీ.	వేలం జరుగు స్థలం.	ధరావత్తు సొమ్ము.	వేలం నిర్వహించు అధికారి పేరు.	ప్రారంభ వేలం సొమ్ము.
1.	ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ — సిర్పూరు రోడ్డు యొక్క మైలు 3/5 (కి.మీ.6) నందు పెద్ద వాగుకి అడ్డంగా గల వంతెన.	రు. 30000	13.1.1982 ఉ. 11 గం.	ఆర్ అండ్ బి డివిజన్ ఆఫీసు ఆవరణ నిర్మల్.	రు. 1000	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆర్ అండ్ బి, డివిజన్ నిర్మల్.	రు. 41500

వాహనముల తరగతి.	టోలు రేటు
1. మోటార్ సైకిల్ లేదా స్కూటర్.	0—50
2. ఆటోరిక్షాలు, మూడుచక్రాల మోటారువాహనాలు, లేదా ట్రాక్టర్.	1—00
3. కారు లేదా టాక్సీ, లేదా జీపు.	2—00
4. వ్యాగన్ లేదా వ్యాను.	3—00
5. బస్.	5—00
6. లారీ లేదా ఏదైన భారీ వాహనం.	5—00

గమనిక:— పై వాహనాలకు ట్రయిలర్ జత పరిచినచో పై రేట్లకు రెండింతలు చెల్లించవలెను.

2. ఒకవాహనం రోజునకు ఒకటి కంటే ఎక్కువ సార్లు ప్రయాణం చేస్తున్నప్పుడు పై రేట్లకు 1½ రెట్లు చెల్లించుటకు వీలు కల్పించబడింది.

(సం) ఎగ్జిక్యూటివు ఇంజనీరు
(ఆర్ అండ్ బి) నిర్మల్.

DIPR No. 1918/C2/Advt/81

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29.
Editor: S. Radha Krishna. — Phones: 36992, 35867

వైద్యము

తెలుగులో పోస్టుద్వారా హోమియోపతి వైద్యం నేర్చుకోండి. ఉచిత వివరాలకు, H.H. ఇన్స్టిట్యూట్, నీలంపేట్ సికింద్రాబాదు 500044

డైరెక్టరేట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రెయినింగ్,
ఆం. ప్ర., హైదరాబాద్—500001

పత్రికా ప్రకటన

9.12.1981 నాడు వార్తాపత్రికలలో ప్రచురితమైనవున్న ప్రకటన నెం. 4/81 లో తెలియపర్చిన వుద్యోగాల కొరకు షెడ్యూల్డ్ కులం మరియు షెడ్యూల్డ్ తెగల నుండి దరఖాస్తులు అందుకొనుటకు నిర్ణయించిన ఆఖరు తేది: 15.12.1981 నుండి 24.12.81 వరకు డైరక్టర్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రయినింగ్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదువారిచే పొడిగించబడింది.

డైరక్టర్.

DIPR No. 1935/C2/Advt/81

తంతి తపాల శాఖ

టెండరు నోటీసు

"గుంటూరు, అరండల్‌పేటలో డి. టి. బి. భవనము నిర్మించుట : సబ్‌హెడ్: కాంక్రీటు, రెఫిపోన్‌బాల్, ఫ్లాస్టరింగ్ మరియు వాల్ పెయింటింగ్ పనులకు భారత ప్రెసిడెంట్ తరఫున అర్హతగలిగిన, పి. అండ్ టి. సర్కిల్ నిర్మాణమునకు చెందిన మరియు సి. డబ్ల్యు. డి., సి. పి. డబ్ల్యు. డి., ఎం. ఇ. ఎస్., రైల్వేశాఖకు చెందిన కాంట్రాక్టర్ల నుండి సీలు చేసిన టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. & టి. సివిల్ డివిజన్, వెంకటేశ్వరపురం, విజయవాడ—520010 వారిచే కోరబడుచున్నవి.

గుర్తింపబడిన కాంట్రాక్టర్లుగా తగిన రుజువులను అదేయం ఎన్ఓ. తెల్పించినచో వారి సర్టిఫికేట్లను, మరిన నిర్మాణపనులలో అనుభవమును చూచినూ అందుకు సంబంధించిన ఇన్‌కాక్ — ఇంజనీర్‌చే ఇవ్వబడిన సర్టిఫికేట్సు దాఖలు పర్చిన వారికి టెండర్లు జారీ చేయబడును. అంచనా విలువ రు. 59852—00 ధరావతులు. 1272.00 టెండరు ఫారం వెల రు. 24.80 పై. పని పూర్తి చేయుటకు గడువు 2 నెలలు టెండరు ఫారములు జారీచేయుటకు ఆఖరు తేది 22—12—81. టెండర్లను 23—12—81 సా. 3.00 గం. వరకు స్వీకరించి అదే రోజు సా. 3.30 గం. తెరువబడును.

ప్రభుత్వరంగ సంస్థల తీరు: ప్రధాని ఆందోళన

న్యూఢిల్లీ, డిసెంబరు 16 :

ప్రభుత్వ రంగ పారిశ్రామిక సంస్థలను ఒక్కొక్కదానిని వేరువేరుగా పరిశీలించి వాటి సమస్యలను తెలుసుకోవాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సూచించారు.

రాష్ట్రాలలోని ఆర్థిక శాఖల మంత్రులకు రాసిన లేఖలో కొన్ని పారిశ్రామిక సంస్థలు పనిచేసే తీరుపట్ల ఆమె అందోళన చెందారని, ఆ పరిశ్రమలను మెరుగుపరచడానికి తీసుకొంటున్న చర్యల గురించి ఆమెకు తెల్పవలసిందని కోరారు.

ఉత్పాదక శక్తిని పూర్తిగా వినియోగపడేటట్లు చూడాలని, ప్రయోజనకరమే కాకుండా పరిశ్రమ లాభాలు గడించే స్థాయికి తీసుకు రావాలని ఆమెలేఖలో పేర్కొన్నారు

—— ం ——

బ్రిటన్‌లో కని విని ఎరగని మంచు

లండన్, డిసెంబరు 16 :

బ్రిటన్ చరిత్రలో కనీవినీ ఎరుగనంత మంచు కురిసింది. వాతావరణ సూచికలోని పాదరసమట్టం ఎన్నడూ దిగనంత క్రిందికి జారిపోయింది. సున్నాకి 20 డిగ్రీల క్రిందికిపోయింది. దేశంలోని దక్షిణ భాగంలో ప్రజా జీవనం స్తంభించిపోయింది.

1888 లో వాతావరణ రికార్డులు స్థాపించిన తరువాత ఇన్ని డిగ్రీల క్రిందికి దిగడం ఇదే మొదటిసారి.

చంద్రమండలంలోకి మానవుడినిపంపి నౌకాప్రజ్ఞానం సంపాదించినా, మంచు నివారించే మార్గం ఎరగని కనీపెట్టలేకపోయామరని ఒక పత్రిక వ్రాసింది.

—— ం ——

గ్రామస్థుని ఇంటిపై దుండగుల దాడి

తమిళనాడు, డిసెంబరు 16:

తిరువారూరు సర్కిల్‌లోని నెరిమిలదర్య పోలీసు స్టేషన్ పరిధిలో, నుగ్గురువ్యక్తులు అకస్మాత్తుగా నటిస్తూ వైశ్యుడు కిష్ణయ్య ఇంటిపై దాడి చేసినట్టు వరంగల్లు పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. కృష్ణమూర్తి తెల్పారు.

శ్రీ కిష్ణయ్య కేకలు పెట్టారని, దానితో గ్రామస్థుల వచ్చి అయనను కాపాడారని అయన చెప్పారు.

దుండగులు కొన్ని నాటుబాంబులను పేల్చి పారిపోయారంటే గ్రామస్థులు వారి వెంటబడి ఇద్దరిని పట్టుకున్నారు. వారిని పోలీసులకు అప్పగించారు.

ఆస్తినష్టం సంభవించలేదని శ్రీ కృష్ణమూర్తి తెల్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

——

కలకత్తా రేవులో అగ్నిప్రమాదం

కలకత్తా, డిసెంబరు 16

కిడ్డర్‌పూర్ డాక్—1 లోని మూడవ షెడ్‌లో పెద్ద అగ్ని ప్రమాదం సంభవించి మూడు జనరేటరు, వంట నూనె, టీ, వస్త్రాలు, సర్జికల్ పరికరాలు పూర్తిగా కాలిపోయాయి.

వైద్యం

చక్కెర వ్యాధి గలవారు ఆమ్యూల్యమైన సలహాకొరకు ఈ క్రింది అడ్రసుకు ఇంగ్లీషులో సంప్రదించండి.

శ్రీ రామ్ తులసి,
28, K.P.O. వీధి, మద్రాసు—21.

కావలెను

ఇంగ్లీషు చదువుట, వ్రాయుట వచ్చి Transporting, Providentfund, Incometax Accountsలో అనుభవము గల గుమాస్తా కావలయును. రిటైర్డ్ అయినవారు కూడా అర్హులు. వెంటనే ఉద్యోగము ఇవ్వబడును.

పీపుల్స్ న్యూస్ ఏజెన్సీ, ఎలక్ట్రికల్ బిల్డింగ్, రాజగోపాలచారి రోడ్డు, విజయవాడ—2.

ప్రకటన

నా లాటరీ టికెట్ నెం. 7057/81 తేదీ 30-6-81 నుండి 6-7-81 న విజయవాడ సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసులోరిజిస్టరు కాబడి, దేనికి సమర్పించుకుండి విజయవాడచుట్టు లారీలో ఊరికి 12 వ పోయినదిలభ్యపరిచినవారికి బహుమతి యివ్వబడును. మూడాసు రంగారావు, వ్యాపారస్థుడు, కృష్ణలంక, విజయవాడ—13.

వైద్యము

మోడరన్ మెడికల్ గైడు మరియు మెడికల్ జీరోరెటరీ గైడ్ అను రెండు అల్పోపతి తెలుగు వైద్య గ్రంథములు ఒకే పుస్తకముగా ముద్రింపబడినది. మేజర్ డా. పి.ఎస్.రావు, ఎం.డి.గారి తొలి పలుకులతో వెలువడినది. వెల రు.30 ముందుగా ఎం.ఓ. చేసినవారికి పుస్తకము రిజిస్టర్డుపోస్టులో పంపబడును. వి.పి.గా పంపబడదు. The Sanford Clinical Laboratary, Kothapet, Vijayawada 520001



స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ పెంచే యోచన

తాడేపల్లిగూడెం, డిసెంబరు 16 :

స్వాతంత్ర్య సమర యోధులకు రాష్ట్ర ప్రభుత్వం నెలవారీ ఇచ్చే పింఛను ఇంతకన్నా ఎక్కువ చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ఈ దేశ భక్తులకు ఉడుతా భక్తిగా తన శాశ్వత మేక్కే గృహ నిర్మాణ పథకంలో రెండు శాతం కేటాయించటం జరిగిందని ఈ శాతాన్నికూడా త్వరలో పెంచగలమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖమంత్రి శ్రీ కంతేటి సత్యనారాయణరాజు నిన్న ఇక్కడ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సమావేశంలో చెప్పడించారు.

ఈ సమావేశంలో వామపక్ష సభ్యుడు శ్రీ మూర్తిరాజు ప్రసంగిస్తూ దేశభక్తి, క్రమశిక్షణ గల స్వాతంత్ర్య సమర యోధులకే గాక, ఏ అనుభవంలేని వారికి కూడా పింఛనులు ముడుతున్నాయని దీనివల్ల దేశంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలుగుతుందని ఆయన ఆరోపించారు.

ముందు వామపక్ష డిప్యూటీ స్పీకరు శ్రీ వనల సూర్యచంద్రరాజు గృహంలో జిల్లాలో సైనిక సంస్థ నుండి శాసన మండలికి జరిగే ఎన్నికల గురించి మున్సిపల్ చైర్మన్, కవున్సిలర్లతో మంత్రి ముచ్చటించారు.

ఈ సమావేశంలో మంత్రి శ్రీ సత్యనారాయణ రాజు జిల్లా ఎన్నికల ప్రవర్తన నిమిత్తం ఏర్పాటైన్న పని బాంగ్రెసు (ఐ) అభ్యర్థులకు వోట్లు వేయడం కోసం సమితులను కేటాయించడం జరుగుతుందని మంత్రి అన్నారు ఈ సమావేశంలో ఎం. ఎల్. ఎ. శ్రీ మూర్తిరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ కర్రా సోమేశ్వరరావు, కవున్సిలర్ శ్రీ ఇ. సత్యనారాయణ ప్రభృతులు పాల్గొన్నారు.

జిల్లాలో మంత్రి శ్రీ సత్యనారాయణ రాజు, మూర్తిరాజు ఒక వర్గంగాను, జిల్లా పరిషత్ చైర్మన్ నాగేశ్వర రవీంద్రనాథ చౌదరి, శ్రీ అల్లూరి జగన్నాథరాజు ఒక వర్గంగాను ఉన్నారు కనుక వీరు ఇరువురు వర్గాలు ఒక సమావేశం విడివిడిగా చేసుకుని అభ్యర్థులకు వోట్లు కేటాయించే చేసుకోవటం మంచిదని శ్రీ వనల సూర్యచంద్రరాజు సూచించారు. (కం)

పెరుగుతున్న ధరలు జాతీయ బ్యాంకు రుణాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 16 : గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో షెడ్యూల్డు, షెడ్యూల్డు ప్రజలకు బ్యాంకు రుణాలు ఇవ్వటంలో జాతీయం అయిన బ్యాంకులు తమ లక్ష్యాలను అధిగమించి ఎక్కువగా బ్యాంకు రుణాలు అందించాయని, అర్థికమంత్రి శ్రీ ఆర్. వెంకటరామన్, నేడు రాజ్యసభలో తెలియజేశారు.

సమాజంలోని "ఎక్కువ నేద అయిన" వర్గాలకు కేటాయించబడిన మొత్తంలో, బకాయి వరకు కేటాయించబడిన మొత్తం 40 శాతం అని డాక్టర్ భాయ్ మహావీర్‌కు జవాబుగా ఆయన తెలియజేశారు.

అందరికంటే పేదలైన అతి పేద వర్గాలకు బ్యాంకులు 44.6 శాతంపైగా, బ్యాంకులు అందజేశాయి.

కడపన రెండు సంవత్సరాలలోను, షెడ్యూల్డు, షెడ్యూల్డు ప్రజలకు వరుసగా, రు. 278 కోట్లు, 339 కోట్లు లోనుగా తెలియజేసినట్లు ఆయన తెలిపారు. ఇవి వ్యత్యాసపు పద్ధతి రేటు పథకం క్రింద ఇవ్వబడినట్లు ఆయన వివరించారు.

1981లో 5 గురు దవుత్య వర్గపు ప్రతినిధులు దొంగ రవాణా కార్యకలాపాలలో ప్రమేయం కల్గి ఉన్నట్లు కనుగొనబడింది, అర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ ఎస్. ఎస్. పిలోడియా రాజ్యసభలో నేడు చెప్పారు.

ఆయా దేశాల ప్రభుత్వాల సహకారంతో భారత ప్రభుత్వం తమ్ము గ్రేస్కొన్నదని, శ్రీ రామానందయాదవ్‌కు, శ్రీమతి ఆమర జిత్ కౌర్‌కు జవాబుగా, మంత్రి తెలియజేశారు.

అటువంటి అక్రమ చర్యలు తిరిగి జరగకుండా నిరోధించుటకు ఆయా దేశాల ప్రభుత్వాలతో భారత ప్రభుత్వం సంప్రదింపులను కూడా పాటిస్తున్నది. అన్నారు.

ఈ దేశాలతో ఉన్న స్నేహ సంబంధాలూ, సహకారం కొనసాగడం దృష్ట్యా వివరాలను వెల్లడించడం సబబు కాదాలదు అని ఆయన పేర్కొన్నారు.

తూర్పుగోదావరి జిల్లా కులతత్వ రాజకీయం

అమలాపురం, డిసెంబరు 16 : తూర్పుగోదావరిజిల్లా నుంచి శాసన మండలికి జరగనున్న ఎన్నికలలో యిక్కడ నుంచి రెండు, స్థానాలలో ఒకటి కాపు కులం అభ్యర్థికి, మరొకటి కమ్మకులం అభ్యర్థికి కాంగ్రెసు (ఐ) టిక్కెట్లు యిచ్చారు. అయితే కమ్మవారికని యిచ్చిన స్థానం కూడా కాపునకే రావాలనే ఆలోచనతో ఒక కులానికి చెందిన శ్రీ వల్లా వెంకట్రావును ఇండిపెండెంట్ అభ్యర్థిగా నుంతపరకు కాంగ్రెసు(ఐ) వారుగా చెప్పుకుంటున్న వారే పిలిచిట్టారని కోసేసు గ్రామీణ అభివృద్ధి సంఘం ఆరోపించింది.

పార్లమెంట్ సభ్యుడు, హోమ్‌మంత్రి శ్రీ కోదాల రాజమల్లు ఈ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు.

కుల తత్వాన్ని రెచ్చగొడుతున్న వారి ప్రయత్నాలు, చేసి, పార్టీ టిక్కెట్లు యివ్వబడిన వారికే వోట్లు వేయాలని ఈ సంఘం తమ ప్రకటనలో కోరింది. (కం)

కనీస వసతులకు నోచుకోని మల్కాజిగిరి మున్సిపాలిటి

హైదరాబాదు, డిసెంబరు 16 :

మల్కాజిగిరి మున్సిపాలిటీ ఏర్పడి ఆరు నెలలు గడిచినా ఇంతవరకు ఎక్కడి వారికి కాబట్టిన కనీస సౌకర్యాలు అందించలేకపోయాయనీ, సికింద్రాబాదు కంటోన్మెంటు నియోజకవర్గం బి. జె. పి. ప్రధానకార్యదర్శి శ్రీ కె. గౌరంగారావు నిశితంగా విమర్శించారు.

మల్కాజిగిరి మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ రోడ్డు, పారిశుద్ధ్యానికి సంబంధించి నిర్మాణాల విషయంపై హామీలు ఇస్తూ, ఎక్జిక్యూటివ్ ఇంజనీరు చార్జి తీసుకోగానే దీనికి ప్రాధాన్యత ఇస్తారని చెప్పారనీ, ఇంతవరకు ఇంజనీరు ఎవరూ రాలేదనీ, కనీసం ఇప్పటికైనా స్పెషల్ ఆఫీసర్ తమ పదవికి న్యాయం చేకూర్చాలని శ్రీరావు ఒక ప్రకటనలో కోరారు.

లాలాపేట, శాంతినగర్, దక్షిణలాలాగూడాలను మల్కాజిగిరి మున్సిపాలిటీలో కలపలేనీ, ఇవి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద కలిగిన్నట్టయితే ఇంతవరకు అక్కడ ఎటువంటి అభివృద్ధి జరుగలేదని అక్కడి ప్రజలు అధిక శాతం మంది ఈ ప్రాంతాలను మల్కాజిగిరి మున్సిపాలిటీలో కలపాలని కోరుకుంటున్నారనీ, ఆయన తెలిపారు.

రాష్ట్ర మున్సిపల్ పరిపాలనా విభాగం ఈ విషయంలో జోక్యం కలిగించుకోవాలని మల్కాజిగిరి వాసులకు జవాబు కోరారు. (హి.స)

నిజాం కళాశాల పోస్ట్ గ్రాడ్యుయేట్ విభాగం అధ్యక్షుడుగా ఎన్నికైన టి. రమేష్

ఏ కారణమువల్లనైనా బహిష్కరించబడిన స్త్రీలు
సంప్రదించండి :
సంతాన్ అండ్ ఫ్యామిలీ కంట్రోలింగ్ స్పెషల్
డాక్టరు శ్రీమతి & శ్రీ చాగంటి రంగయ్యచౌదరిని
మన హైదరాబాద్ పట్టణములో ప్రతి నెల 1 — 6 వ తేదీ వరకు మరియు 15 — 30 వ తేదీ వరకు— టూరిస్టు హోమ్, కాచిగూడ స్టేషన్ రోడ్, Phone: 65611. రూం నెం. 31.
పి. & సి. ఆపరేషన్‌తో నిమిత్తము లేకుండ సులభ పద్ధతిలో బహిష్కృతులకు & పురుషులలో లోపించిన యవ్వన శక్తిని తిరిగి పొందుటకు మందులు ఇవ్వబడును.

శ్రీలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, యాదగిరిగుట్ట

భువనగిరి తా., నల్గొండ జిల్లా.

Rc. నెం. E/1046/81 తేది 9—12—1981

ప్రకటన

శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, యాదగిరిగుట్ట యొక్క గుండం వద్దగల 123 రూములు నివాసగృహము యొక్క రెండవ అంతస్తులో 24 రూములకు వైరింగ్ పని చేయుటకై లైసెన్సుగల్గి అనుభవంగల్గి వున్న ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లనుండి సీలువేసిన కొటేషన్లు కోరబడుచున్నవి. పనిజరిగిన వివరాలు మరియు అనుభవమునిబట్టిన ఒక్కొక్క జాబితారు రు. 5 చెల్లించి దేవస్థానం కార్యాలయంనుండి 27.12.81 తేదీనాడు లేదా అంతకుముందుగా ఆఫీసు వేళలో పొందవచ్చును.

కొటేషన్లు చేరుకు ఆఖరు తేది 3.1.82 సా. 4 గం. ఆసక్తిగల వ్యక్తులు తమ కొటేషన్లు కెటాయింపుకు మరియు జాబితాలు కొనుగోలు చేసుకోవలెను. సదరు కొటేషన్లు అదేరోజు సా. 4.30 గం.ను కొటేషనుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో ఈ క్రింది సంతకందారునిచే తెరవబడును.

(సం) ఎస్. అరవిందాక్షిన్
ఎక్జిక్యూటివ్ ఆఫీసర్,
శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, యాదగిరిగుట్ట.

ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ

ప్రాజెక్టు డివిజను, ఖమ్మం

కలప వేలము నోటీసు

ఈ దిగువ పేర్కొనిన అటవీ అభివృద్ధి సంస్థ కలప డిపోలో కుప్పలు (లాట్లు)గా పేర్చబడిన మారుజాతి కలప సరుకు డిపోలో ఈ క్రింద వివరించిన తేదీలలో ఉదయం గం. 10.00 నుండి బహిరంగముగా వేలము వేయబడును.

అడితి వివరము	తేది	కలప వివరము
కార్పొరేషను కలప డిపో సత్తుపల్లి	23—12—1981 మరియు 24—12—1981	మారుజాతి కలప సుమారుగా 1,000 ఘ. మీ.

పూర్తి వివరములకు ప్రాజెక్టు ఆఫీసరు ఖమ్మం వారినుండి గాని, కార్పొరేషను కలప డిపో మేనేజరు సత్తుపల్లి వారి నుండి గాని, స్వయముగా గాని, లేక పోస్టు ద్వారా గాని పొందవచ్చును.

(సం) ఎస్ సుబ్బారావు
I/c ప్రాజెక్టు ఆఫీసరు,
ఖమ్మం.

DIPR No. 1750/C3/Advt II/81

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము—అటవీశాఖ

Rc. No. 2397—H2/81 డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ వారి కార్యాలయం,
తేది :1—12—1981. కరీంనగర్ (పశ్చిమం) డివిజన్.

అమ్మకం నోటీసు

ఈ క్రింద చూపిన విధంగా ప్రభుత్వ కలప డిపోల ఆవరణలో అనుకూలమైన లాట్లుగా పేర్చిన సరుకుపడిన కలప, మరియు కూపు స్థలములో గల వంటచెరకు లాట్లను యీక్రింద చూపిన తేదీలలో యీక్రింద తెలిపిన అమ్మకం డిపోల వద్ద డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, కరీంనగర్ వారిచే లేదా వారిచే సరియైన విధంగా అధికారనివ్వబడిన యితర అధికారిచే అమ్మకం నిర్వహించబడునని యిందుమూలంగా ఎల్లరకు తెలియజేయడమైనది.

క్రమ సంఖ్య.	డిపో పేరు.	అమ్మకం తేదీ మరియు సమయం.	కలప cumలో	వంట చెరకు cumలో (సుమారుగా)
1.	జి.టి.డి. జగిత్యాల.	29.12.1981 ఉ. 10 గం.	వివరాలు అమ్మకం సమయంలో తెలుపబడును	
2.	జి.టి.డి., ఎల్లారెడ్డిపేట, సిరిసిల్లా తాలూకా.	30.12.1981 ఉ. 10 గం. లకు.	—డిట్టో—	

గమనిక:— 1. యు.డి.ఒ.ఎల్. కలప మరియు రద్దు పర్చిన లాట్లు కూడా యిందుకు సంబంధించిన జి. టి. డి. ల వద్ద పై తేదీలలో అమ్మబడును. వివరాలు అమ్మకం సమయంలో ప్రకటించబడును.

2. ఏదేని రేంజికి సంబంధించిన వంట చెరకు లాట్లు సిద్ధంగా వుంటే పైన తెలిపిన తేదీలయందు అమ్మబడును.

ఇతర వివరాలు డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, కరీంనగర్ పశ్చిమం, వారివి, లేదా జగిత్యాల మరియు సిరిసిల్లాలకువెడిన ఫారెస్టు రేంజి ఆఫీసర్లవద్దనుండి పొందవచ్చును.

(సం) డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరు,
కరీంనగర్ (పశ్చిమం)

DIPR No. 1919/C2/Advt/81

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

జిల్లా సాంఘిక సంక్షేమాధికారి (సరళ్) వారి కార్యాలయం
హైదరాబాద్ అర్బన్ — II

ఆర్. సి. నెం. A1/10704/81 తేది :10—12—1981

టెండరు నోటీసు

జంటనగరాలలో గల సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ/మైనారిటీ తరగతుల సంక్షేమ వసతి గృహాలకు మరియు పాఠశాలకు 1వ వారం నుండి 5వ తరగతి విద్యార్థులకు వంటపాత్రలు, స్టెయిన్‌లెస్‌స్టీలు, స్టీలు, గ్లాసులు, దువ్వెనలు, కార్పెట్లు, కుషన్‌పెట్టెలు, కర్రపట్టీలు, డ్రెస్సులు, స్టేషనరీ అయిటంలు, మరియు క్రీడా సామగ్రి వగైర

'మెదడువాపువ్యాధి అదుపు'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 16: రాష్ట్రంలో మెదడువాపు వ్యాధి అదుపులోనికి వచ్చిందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ వై. ఆర్. రెడ్డి పేర్కొన్నారు.

విలేఖరులతో మాట్లాడుతూ, 11 వందల కేసులు ఈ వ్యాధికి సంబంధించినవి రిపోర్టు కాగా 350 మంది ప్రాణాలు వదిలారని ఆయన అన్నారు.

అయితే సరియైన రోగ నిర్ధారణ కష్టతరమైనదని, సాధారణంగా చిన్న పిల్లలకు వచ్చే రోగాలవల్ల కెయ్యికి 150 మంది ప్రాణాలు వదులుతూ ఉంటారని, అందువల్ల రిపోర్టు అయినప్పటి మెదడువాపు వ్యాధివిని అవే పిలులేదని ఆయన అన్నారు.

వ్యాధి నివారణకు, నిరోధానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొన్నదని ఆయన చెప్పారు.

వ్యాధి నిరోధానికి ఇంజక్షన్లు చేసే అవసరం ఈ దేశంలో లభ్యంకాదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

స్వైలాలీ పరిసరం, పంపుల్ల నాణ్యత ప్రమాణం వల్ల కలిగినంతగా ఈ వ్యాధి గురించి కాకా ఎక్కువ భీతావహాలవుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

అంతర్జాతీయ వైద్య నిపుణుల సదస్సు

అడ్డాలు అవసరం లేకుండా కండ...

లోపలే అడ్డాలు అమర్చే ప్రక్రియ ఇటీవల బాగా అమలులోనికి వచ్చిందని, ఈ విధానమే వర్ధించేందుకు జనవరిలో అంతర్జాతీయ వైద్యుల సదస్సు హైదరాబాదులో జరుగనున్నదని మధురై అరవిందా కంటి ఆస్పత్రి డైరెక్టర్లు, పద్మశ్రీ డాక్టర్ జి. వెంకటస్వామి చెప్పారు.

హార్వారావుపేటలో భారత కంటి ఆస్పత్రి ప్రారంభోత్సవానికి వచ్చిన డాక్టరు స్వామి విలేఖరులతో మాట్లాడుతూ, కాటరాక్ట్ వచ్చినవారికి అది ముదిరేవరకు ఉండనివే సిన పని లేకుండా, వ్యాధి కలిగిన వెంటనే ఆపరేషన్లు చేసే విధానం చేపట్టబడిందని ఆయన చెప్పారు.

గుజరాత్‌లోనిదోల్కా గ్రామానికి చెందిన ఒక లాయరు నేత్ర బ్యాంకు ఏర్పాటుచేసి అన్యమైన సేవ చేస్తున్నారని అటువంటి నేత్ర బ్యాంకును ఏర్పాటు చేసేందుకు ఇక్కడివారు ముందుకు రావాలని ఆయన కోరారు.

ఏడాదికి 15 వేల మంది పిల్లలు పరియైన పోషణలేక అంధులవుతున్నారని, అందుకోసం తల్లులకు శిక్షణ ఇచ్చేందుకు తిరువతి, భీమవరంలో లండన్ మహాయిక సంస్థ, వారి కేంద్రాలు ఏర్పాటు చేయబడుతున్నాయని ఆయన చెప్పారు.

మహాదాన మహాత్మంగా 20 లక్షలమంది అంధులయ్యారని, కంటి దానాలు ముందుకు వస్తే వారికి పరియం చేయవచ్చునని ఆయన అన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా అల్మకూరు తాలూకా పెద్ద గోపాలపురంలో కేంద్ర రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ పల్లి అర్జున్ విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం. శ్రీమల్లు అంతరాములు (ఎం. పి.), జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ వి. ఎస్ గౌడ్, శ్రీ విరారెడ్డి (ఎం. ఎల్. ఎ) కూడా చిత్రంలో వున్నారు.

భూ సంస్కరణల అమలుపై సుప్రీంకోర్టు తీర్పు పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబరు 16:

కేంద్ర ప్రభుత్వం రాజకీయ కారణాల వల్ల కావాలనే భూసంస్కరణ చట్టం అమలులో జాప్యం చేస్తున్నదన్న పి పి ఐ సభ్యుడు శ్రీ రామావతార్ శాస్త్రి ఆరోపణను వ్యవసాయ సహాయమంత్రి శ్రీ బాలేశ్వర్‌రావు ఖండించారు.

సంపూర్ణంగా అమలు జరిగేలా కేంద్ర ప్రభుత్వం దీనిని కార్యరూపంలో పెట్టడానికి ఎంతో అర్రత పడ్డున్నప్పటికీ 1980 నవంబరు 13వ సుప్రీంకోర్టు తీర్పులోని ప్రతి అంశాన్ని కూలంకషంగా పరిశీలిస్తున్నదనీ, దీనిపరంగా ఈ చట్టాన్ని అమలుపరచాలన్న విషయం యోచిస్తున్నదని మంత్రి తెలిపారు.

సిద్ధాంతపరంగా కౌలుపంటి చట్టాలను అమలుపరచాలన్నది ప్రభుత్వ సంకల్పమని ఆయన అన్నారు.

భూసంస్కరణ చట్టాన్ని అమలుపరచడానికి గ్రామస్థాయిలో కోర్టులు నెలకొల్పాలని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి (జనతా) సలహా ఇచ్చారు.

ప్రజా కోర్టుల వంటివి స్థాపించాలన్న దానిపై సభ్యులు ఏమీ చెప్పడం లేదని శ్రీ వీరేంద్రసింగ్ అన్నారు. భూసంస్కరణల చట్టాన్ని అనేక రాష్ట్రాలు అమలు చేస్తున్నాయనీ, లక్షల హెక్టార్ల భూమిని పంపిణీ కూడా చేశారని వ్యవసాయమంత్రి తెలిపారు.

రాజ్యాంగంలోని 44వ సవరణలో అప్రస్తుతమైన మొత్తం అధికారాన్ని అంత మొందించే వ్యవస్థ ఉన్నందున ఇటువంటి స్థితిలో భూసంస్కరణ చట్టానికి అర్థం లేదని ఆయన అన్నారు.

బీహార్‌లోఇప్పటికీ 185 మందికి రెండు వేల ఎకరాలు వంతున భూమి ఉన్నవారు ఉన్నారనీ, ఇప్పటివరకు వీటిని స్వాధీనం చేసుకుని పంపిణీ చేయలేదనీ అంటూ, పోలీసులు మనుషుల చిత్రహింసలు జరిపారని తెలిపారు. లోక్‌దళీకు చెందిన శ్రీ రాం విలాస్‌పాస్వాన్.

గౌరవ సభ్యుడు ఇటువంటి విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినట్లయితే తగిన చర్య తీసుకుంటామని శ్రీ రావ్ వీరేంద్రసింగ్ అన్నారు.

శ్రీ అతల్ బిహారీ వాజపేయి ప్రశ్నకు సమాధానమిస్తూ, భూసంస్కరణల చట్టం పరిధి నుండి వక్ఫ్ సైనికులను రాష్ట్ర ప్రభుత్వాలు తొలగించినట్లయితే ప్రభుత్వం సానుభూతితో ఈ విషయం పరిశీలిస్తుందని శ్రీ రావు వీరేంద్రసింగ్ హామీ ఇచ్చారు. (పి.స)

రూ. 10 కోట్లతో కొత్త నూనెమిల్లులు

న్యూఢిల్లీ, డిసెంబరు 16 : ఆరవ ప్రణాళిక కాలంలో పది కోట్ల రూపాయల పెట్టుబడితో ఆధునిక నూనె మిల్లులను ఏర్పాటు చేయడానికి ఒక పథకాన్ని రూపొందించినట్లు పౌర సరఫరాల శాఖ ఉపమంత్రి శ్రీ జాబిమోహన్ మహాంతి సోమవారంనాడు లోక్‌సభలో చెప్పారు.

ఈ మిల్లుల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను తయారు చేస్తున్నట్లు శ్రీ కె. పి. ఎస్. సింగ్ ప్రశ్నకు సమాధానంగా శ్రీ మహాంతి చెప్పారు.

శ్రీ శివకుమార్‌సింగ్ అడిగిన ప్రశ్నకు వ్యవసాయశాఖ మంత్రి రావు వీరేంద్రసింగ్ సమాధానమిస్తూ, సోయా చిక్కుళ్ళ ప్రాసెసింగ్ కర్మాగారాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలిపారు.

వీటిలో కొన్నిటిని ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేస్తామనీ, విదేశీ పెట్టుబడిని కూడా తీసుకొంటామని ఆయన చెప్పారు.

సోయా చిక్కుళ్ళ ఉత్పత్తి దారులు కష్టాల్లో వున్నారన్న అభిప్రాయంతో ఆయన ఏకీభవించలేదు. వారికి మంచి గిట్టుబాటు ధర లభిస్తోందనీ, ఈ కారణంగానే సోయా చిక్కుళ్ళ సాగు విస్తీర్ణం రోజు రోజుకు పెరుగుతుందని ఆయన వివరించారు.

శ్రీకాకుళం జిల్లా నుండి మండలికి ముగ్గురి పోటీ

శ్రీకాకుళం, డిసెంబరు 16: శాసనమండలికి జరగనున్న ఎన్నికలలో శ్రీకాకుళం జిల్లా నుండి పోటీకిరంగంలో ముగ్గురు అభ్యర్థులు మిగిలారు. తొలుత నామినేషన్లు వేసినవి ఏడుగురు ఉపసంహరణ గడువు చివరి రోజున నలుగురు రంగంనుంచి నిష్క్రమించారు.

అయితే ఈ ముగ్గురిలో ఒకరు లోక్‌దళ్ జతపరుస్తున్న అభ్యర్థిగా మిగిలి ఇద్దరూ ఇందిరా కాంగ్రెసు నోట్లను పంచుకోవలసిన వారు కావడం విశేషం.గార సమితి అధ్యక్షుడు శ్రీగొండు నరసింగరావు ఇందిరా కాంగ్రెసు అధిష్ఠాన వర్గం ఆమోదాన్ని పొందిన అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయమంత్రి, శ్రీకాకుళం జిల్లా ఎడిషన్ చైర్మన్ శ్రీ జి. శ్రీరాములు వాయుదు పరోక్షసహకారాలు, మద్దతు ఆశ పరిశీలకుల అభిప్రాయం.

శ్రీ పరసింగరావుకు వున్నాయి. అదనంగా సహకార చక్కెర ఫ్యాక్టరీ డైరెక్టర్లలో ఒకరయిన శ్రీ పైడి ఆనందరావు మరొక అభ్యర్థి. పార్లమెంటు సభ్యులు శ్రీ కొడ్డేపల్లి రాజగోపాలరావు సమీపులు శ్రీ ఆనంద రావును బలపరుస్తున్నారు. మాజీ శాసన సభ్యుడు శ్రీ తింజరాపు కృష్ణమూర్తిని లోక్‌దల్ బలపరచాలని తీర్మానించింది. ఇతర ఎత్తి పక్షాలు కూడా కృష్ణమూర్తిని బలపరుస్తాయని భావిస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో రాజకీయాలకు సారథిత్వం వహించే మూడో వర్గం మంత్రి శ్రీ తులసీదాసు వర్గం నుండి ఎవరూ అభ్యర్థిగా లేరు. అయితే పార్టీ విషయంలో క్రమశిక్షణను భంగపరచి పోటీ చేస్తే శ్రీ తులసీదాసు పార్టీ ఆమోదించిన వ్యక్తినే బలపరుస్తారన్నది పరిశీలకుల అభిప్రాయం.

క్షయ వ్యాధికి ఏటా 5 లక్షల మంది బలి

న్యూఢిల్లీ, డిసెంబరు 16 : మన దేశంలో సంభవిస్తున్న మరణాలకు క్షయ వ్యాధి ప్రధానకారణంగా ఉన్నది. ప్రస్తుతం దేశంలో 120 లక్షల మంది క్షయ రోగులు ఉన్నారు. ఏటా అయిదు లక్షల మంది క్షయ రోగులు మరణిస్తున్నారు.

క్షయ రోగులలో మహిళలు 90 లక్షల మంది తీవ్ర వ్యాధిగ్రస్తులై ఉన్నారు.

భారతీయ వైద్య పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ వి. రామలింగస్వామి నేడిక్కడ పై విషయాలు తెలియజేశారు.

ఛస్తుడు మంది మండలులు లభిస్తున్నప్పటికీ, రోగులవ్యాధి పూర్తిగా నయమయ్యేంత వరకు మందులు వాడకపోవడం ఒక సమస్యగా ఉన్నదనిఆయన అన్నారు. దీర్ఘకాలం మందులు వాడవలసి ఉంటే, కొంత కాలం వాడిన తర్వాత పరిస్థితి మెరుగు పడినట్లు భావించిన తర్వాత రోగులు మందులువాడటం విరమిస్తున్నారని, కుష్ఠు వ్యాధి విషయంలోకూడా ఇలాంటి సమస్యే ఉన్నదని అన్నారు.

నాగార్జున, కాకతీయ యూనివర్సిటీలకు గ్రాంటు

న్యూఢిల్లీ, డిసెంబరు 16 : ఆరవ ప్రణాళిక గ్రాంటు క్రింద 1982 మార్చినాటికి కాకతీయ, నాగార్జున విశ్వవిద్యాలయాలు చెరి 75 లక్షల రూపాయలు గ్రాంటు పొందుతాయి.

ఈ మొత్తంలో 40 శాతం జనవరి మొదటి వారంలో విడుదల చేస్తారని విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం అధ్యక్షులు శ్రీమతి మాధురిషా ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సంస్థేను సంఘం ప్రతినిధివర్గానికి హామీ ఇచ్చారు.

ఈవిధుల విషయంలో విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఈ ప్రతినిధివర్గం కోరింది.

దక్షిణాఫ్రికాలో పెద్దఎత్తున అరెస్టులు

డర్బన్, డిసెంబరు 16 : దక్షిణాఫ్రికా పోలీసులు ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే వారిపై ఇటీవల మళ్లీ పెద్ద ఎత్తున దాడులు జరిపి అనేక మందిని నిర్బంధించారు. అరెస్టయిన వారిలో ప్రముఖ కార్మిక నాయకులు, రాజకీయ కార్యకర్తలు, విద్యార్థులు పలువురు ఉన్నారు.

నవంబరు 27న అరెస్టులు జరిగాయి. నెలరోజుల క్రితం దక్షిణాఫ్రికాలోని అనేక సంస్థల్లో సమ్మెలు జరిగాయి. అరెస్టులకు ఇదే కారణమనిభావిస్తున్నారు. సమ్మెలకు నాయకత్వం వహించినవారు ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి వివక్షత విధానాన్ని వ్యతిరేకిస్తున్నారు. జాతి వివక్షతను వ్యతిరేకించే వారిపై చర్యలకు దక్షిణాఫ్రికా పోలీసులకు గల విచక్షణారహిత అధికారానికి ఈ అరెస్టులు ఒక నిదర్శనమని పరిశీలకులు భావిస్తున్నారు.

గుంటూరు జిల్లా కాంగ్రెస్ (ఐ) అభ్యర్థులకు మద్దతు

తెనాలి, డిసెంబరు 16 : స్థానిక సంస్థల నుండి రాష్ట్ర శాసన మండలికి ఈ నెల 28న జరుగనున్న ఎన్నికలలో గుంటూరు జిల్లా నుండి పోటీ చేస్తున్న కాంగ్రెసు (ఐ) అభ్యర్థులైన శ్రీ మువ్వలనేని శేషగిరి రావును, శ్రీ నాదెండ్ల ఆంజనేయులురెడ్డిలను గెలిపించవలసిందిగా జిల్లాలోని స్థానిక సంస్థల ఓటర్లకు విజ్ఞప్తి ప్రకటనలో తెనాలి సంఘాయితీ ఎమితి అధ్యక్షుడు శ్రీ డి. యస్. జి. చంద్రమౌళేశ్వరరావు, దుగ్గిరాల వ్యవసాయాభివృద్ధి బ్యాంకు అధ్యక్షుడు శ్రీ వెనిగళ్ళ శ్రీ కృష్ణప్రసాద్ ప్రభృతులున్న ఎనిమిదిమంది కుమారుడు వి. యస్ ఆర్. యస్. వి. ఆర్ కళాశాల కార్యదర్శి శ్రీ మెహమ్మదాలి, శ్రీ సుధాకర్‌లు సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. (కిం)

ఎలక్ట్రానిక్ వోటింగ్ యంత్రాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 16 : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల్లో ఎన్నికల కోసం వినియోగించడానికి ఎన్నికల సంఘం ఏర్పరుస్తున్న 250 ఎలక్ట్రానిక్ వోటింగ్ యంత్రాలను కొనుగోలుకు ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించిందని నేడు లోక్ సభకు తెలియచేయడం జరిగింది.

శ్రీ నరసింగ్ మక్వానా ప్రశ్నకు న్యాయశాఖామంత్రి శ్రీ పి. శివశంకర్ సమాధానమిస్తూ, ఎలక్ట్రానిక్ వోటింగ్ యంత్రాలను ఏవిధంగా వినియోగించడం వల్ల బోగస్ వోట్లను తేలికగా కనుగొనడం సాధ్యపడుతుందనే ఎన్నికల సంఘం అభిప్రాయపడిందని అన్నారు.

పోస్ట్ మాస్టర్ కులం వివాదం

కాకినాడ హెడ్ పోస్టాఫీసులో నవంబరు 10వ తేదీ ఉదయం ఉత్తరాల కోసం జనం పోస్టాఫీసుకి వచ్చినప్పుడు వేళ పోస్టుమెన్ యానయ్యగారి తమ యూనియన్ నాయకుని ఆధ్వర్యాన హాటాత్తుగా పని వదిలిపేసి బయటికి వచ్చి నినాదాలు చెయ్యసాగారు. తమ వారిలో ఒకరికి కాజువల్ లీవు ఇవ్వడానికి పోస్ట్‌మాస్టర్ నిరాకరించినందుకు వీరు ఈ చర్య తీసుకున్నారు. ఆ తర్వాత పోస్ట్‌మాస్టర్ గదిలోకి చొరబడ్డారు. ఆయనకి వారికి అర్ధ గంటసేపు వాగ్వివాదం జరిగింది. చివరికి ఆ ప్రక్కనే వున్న గుమాస్తా ఒకరు జోక్యం చేసుకుని ఆందోళన కారులను శాంతింప జేశారు.

ఈ సంఘటన జరిగిన తర్వాత 11 రోజులకుపోస్ట్‌మాస్టరు తమసంఘటనకు కారకులయినవారి నుంచి సంజాయిషీ కోరారు. మరుసటి రోజు ఆయనకు ఒక ఆకాశరామన్న ఉత్తరం వచ్చింది. ఆయన ఒక చర్చిలో తన కుమారుని పెళ్లి చేస్తూ ఏర్పిన తుభలేఖ ఫోటోస్టాట్ కాపీ ఆ ఆకాశరామన్న ఉత్తరానికి జతచేసి వుంది. సంజాయిషీ గురించి ఇంకా ముందుకు పోతే తీవ్ర పరిణామాలు తప్పవని "ఆకాశ రామన్న" హెచ్చరించారు.

అంటే ఆ పోస్ట్‌మాస్టర్ నివాసానికంగా పాడలగొట్టారన్నమాట. తాను హెడ్యూలు కులానికి చెందినవాడని చెప్పుకుని ఆయన ప్రమోషన్లు పంపాదించుకున్నాడని ఆయన అనలు కులం బయట పెడతామని ఆ లేఖలో వుంది.

ఈ కథంతా జరిగి నెల రోజులయి పోయింది. ఆ పోస్ట్ మాస్టర్ కులం గురించి వచ్చిన ఆరోపణగురించి పై అధికారులు పట్టించుకోకపోవడం కింది ఉద్యోగులకు కోపకారణమయింది.

సాగర్ కాల్వలో బాలుని మృతి

చిలకలూరిపేట, డిసెంబరు16: ఇక్కడకు సమీపంలోని యడ్లపాడు గ్రామమునకు దగ్గర వున్న నాగార్జున సాగర్ కాలువలో స్నానమునకు దిగిన మేరిగ వసంతరావు అనే విద్యార్థి నీటిలో మునిగి చనిపోయాడు.

ఈ విద్యార్థి స్థానిక ఆర్. వి. యస్. పి. వి. యస్. హైస్కూలుకు చెందినవాడు. ఇతడు యడ్లపాడు జోనల్ ఆటల పోటీలో పాల్గొనడానికి వెళ్లాడు. చిలకలూరిపేట రూరల్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ కె. బాబురావు దర్యాప్తు చేస్తున్నారు.

హైకోర్టు న్యాయమూర్తులపై గూఢచారి సంస్థ దర్యాప్తు?

న్యూఢిల్లీ, డిసెంబరు 16 : 1980-81లో హైకోర్టు న్యాయమూర్తుల గురించి కేంద్ర గూఢచారి సంస్థ దర్యాప్తు జరిపిందన్న వార్తలని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ పి. శివశంకర్ నిన్న రాజ్యసభలో తిరస్కరించారు.

అయితే కొద్ది సందర్భాలలో కొద్దిపాటి ఫిర్యాదులు అందాయనీ, ప్రభుత్వానికివాస్తవాలకు సంబంధించిన నివేదికలు అందాయని అని ఆయన చెప్పారు.

హైకోర్టు న్యాయమూర్తులుగా న్యాయవాదుల సంఘం నుంచి ప్రాథమిక నియామకాలు జరిపేటప్పుడు అయా వ్యక్తుల స్వభావం, శీలం పేరు ప్రతిష్ఠల గురించి ప్రభుత్వం సమాచారం తెప్పించుకొంటుందని ఆయనఅన్నారు. అదేవిధంగా అదనపు న్యాయమూర్తులకునియామకాలు జరిపేటప్పుడు కూడా ఇదే విధమైన భోగట్టాను సేకరించడం జరుగుతుందని. ఇలా సేకరించే అధికారం ప్రభుత్వానికిఉన్నదనిఆయన వివరించారు.

కర్నూలు జిల్లా యువజన కాంగ్రెసు (ఐ) వారు ద్రోణాచలంలో ఉచిత నేత్ర చికిత్సా శిబిరంలో 80 సం॥ల వృద్ధ స్త్రీకి ఉచితంగా కళ్ళజోడు అందించుచున్న శ్రీ రాయలసీమ పేపర్ మిల్స్ జనరల్ మేనేజరు శ్రీ టి. జి వెంకటేశ్, కర్నూలు జిల్లా యువజన కాంగ్రెసు (ఐ) అధ్యక్షులు శ్రీ టి. రవివకాష్, ప్రముఖ నేత్ర చికిత్స వైద్యులు డా॥ పాపయ్య గుప్తగార్లను కూడా చిత్రంలో చూడవచ్చు.

చర్మ వ్యాధులు

(చక్కెరవ్యాధులు, ఆస్త్మానివుణులు)

దురద, రంగు, నల్లమచ్చలు, తెల్లమచ్చలు, తెల్లపొడలు, (బొల్లి), చాలపొట్టుమాదిరిగారావటం, తిమిరి, చేమము, చక్కెర మూత్రములో, రక్తములో చక్కెర, అతిమూత్రం, బలహీనత, ఆస్త్మా, దగ్గు, రొమ్ము, పిల్లికూతలు, మా సిద్ధ వైద్యములో పూర్తిగా నయమవుతుంది.

మా ప్రధాన వైద్యులు

డా॥ ఆర్. వి. రాజన్ ఆర్. ఎం.పి.(ఇండి) గారిని

ఈ క్రింది కేంద్రములో, వెంటనే సంప్రదించి, వారి సలహాతో మీరోగాన్ని నయము చేసుకోడానికి ఈ నేలనే మీరు ప్రయత్నం చేయవలెను. సంప్రదించే ఫీజు 5 రు.లు.

సంప్రదించు వేళలు: ఉ 9 నుండి 12, సా. 2 నుండి 5 వరకు.

ప్రతినెల 18, 19	హైదరాబాద్	తాజమహాల్ హోటల్. బషీర్ రోడ్.
20	విశాఖపట్నం	హోటల్ పూటీ. డాబా గార్డెన్స్
21	రాజమండ్రి	శాంతినివాస్ హోటల్. మెయిన్ రోడ్.
22	తాడేపల్లిగూడెం	శాంతి నివాస్ గాడ్డి, రైల్వే స్టేషన్ ఎదుట.
23	విజయవాడ	మాడరన్ కేఫ్. సాయిరంగ్ వాక్.
24	గుంటూరు	ఉడిపి కృష్ణ భవన్, స్టేషన్ రోడ్.
25	నెల్లూరు	శ్రీ కోమల లాడ్జి, జి. జి. విధి.
26	తిరుపతి	హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్ దగ్గర.

KARTHIKEYA VAIDYASALAI
PALANI—624 601. Tamilnadu.

బావి తవ్వుకోడానికి అప్పు

(మొత్తం ఖర్చులో 75% నుంచి 95%)



బావి తవ్వుకోడానికి అప్పు సెంట్రల్ బ్యాంక్ ఇస్తుంది
నీటి సమస్య పోగొట్టి పొలాల దాహం తీరుస్తుంది

- ఈ అప్పు బావి తవ్వుకోడానికీ, గొట్టపు బావి పెట్టుకోడానికి ఇస్తారు.
- మీరు పెట్టుకోవలసినది మొత్తం ఖర్చులో కేవలం 5% నుంచి 25%.
- అప్పు తీర్చుకోడానికి వ్యవధి 9 నుంచి 15 సంవత్సరాలు.
- వడ్డీ రేటు ఏడాదికి 10.25%.
- హామీలు—భూమి దాని పంట, ఇద్దరు పూచీదారులు కూడా ఉండటం మంచిది.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వపు యాజమాన్య సంస్థ)
ప్రజల వద్దకు మరియు ప్రదేశాల చేరువకు పోవు బ్యాంకు

RADEU5/CBI/4-81

పాఠకులను విశేషంగా ఆకర్షించి చదివింప జేసిన అపూర్వ గ్రంథాలు

పండితారాధ్య చరిత్ర ... రు. 15-00
(పాల్కురికి సోమనాథ కవి)

బసవ పురాణం ... రు. 7-50
(పాల్కురికి సోమనాథ కవి)

భగవద్గీత ... రు. 7-50
(శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి వ్యాఖ్యానంతో)

కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో (నవల) ... రు. 3-50
మూలం: అలెగ్జాండర్ డ్యూమా అనువాదం: సూరంపూడి సీతారామ్

టామ్ సాయర్ (నవల) ... రు. 3-50
మూలం: మార్క్ ట్వేన్ అనువాదం: నండూరి రామమోహనరావు

రాజా — పేద ... రు. 2-00
మూలం: మార్క్ ట్వేన్ అనువాదం: నండూరి రామమోహనరావు

డాన్ క్విక్‌సెట్ ... రు. 2-00
మూలం: సర్ వాల్‌టెర్ అనువాదం: వి. నరసింహమూర్తి

మనిషిలో మనిషి ... రు. 1-25
మూలం: రాబర్ట్ లూయి స్టీవెన్‌సన్ అనువాదం: దాసు వామనరావు

మహాత్మ గాంధి ఆత్మకథ (2వ భాగం) ... రు. 5-00
అనువాదం: శ్రీ వేలూరి శివరామశాస్త్రి

మహావీరుడు ... రు. 0-75
అనువాదం: శ్రీ కొవ్విడి రామం

వివరాలకు:

ఆంధ్ర గ్రంథమాల ప్రచురణలు
c/o ఆంధ్రపత్రిక, గాంధీనగరం, విజయవాడ-3.

తంతి తపాల శాఖ
టెండరు నోటీసు

ఈ దిగువ తెలియచరిచిన పి.అండ్ టి. సివిల్ విభాగము, పి.పి.డబ్ల్యు.డి, ఎం.ఇ.ఎస్. రైల్వేస్ మరియు రాష్ట్ర పి. డబ్ల్యు.డి.లకు చెందిన గుర్తింపబడిన అర్హులయిన కంట్రాక్టర్లనుండి సీలు చేసిన బిడ్డరు టెండర్లను భారత ప్రెసిడెంటు తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి అండ్ టి సివిల్ డివిజను, వెంకటేశ్వరపురం, బందరు రోడ్డు, విజయవాడ—520010 వారిచే కోరబడుచున్నవి.

యిటీవలి అధ్యాయపు పద్ధు చెల్లింపు బాధత వర్టిఫికెట్, పై పేరాలలో గాని గుర్తింపు పొందిన కంట్రాక్టర్లుగా రిజిస్ట్రేషన్ తాలూకు బుజా పత్రములు, లోగడ భవన నిర్మాణములలో అనుభవము ఉన్నట్లయితే, సంబంధిత ఇంచార్జ్ ఇంజనీర్ల వుంచి అనుభవమును నూచించు సర్టిఫికేట్లు దాఖలపర్చుకొన్న వారికి టెండరు ఫారములు జారీచేయబడును. టెండరుడాక్యుమెంట్లు జారీ చేయుటకు, టెండర్లు స్వీకరించుటకు లేది, సమయం, టెండరులు తెరువబడు లేది సమయము యీదిగువ తెలియజేయబడినది.

వ.నెం.	పని పేరు	టెండరు అంచనా విలువ	పని పూర్తిచేయు కాలం	ధరావతు	టెండరు ఫారం అరీదు	టెండరుజారీ చేయుఅఖరు తేదిసమయం	టెండర్లు స్వీకరించు అఖరు తేది	టెండర్లు తెరచుతేది
1	2	3	4	5	6	7	8	9
		రు.		రు.	రూ.పై.			
1.	అరకువ్యాలివద్ద పోస్టుఆఫీసు భవనము అవరణలో క్వెవు I ఒకనెంబరు, క్వెవు II రెండు నెంబర్లు క్వార్టర్లు నిర్మించుట.	109133	6 (ఆరు) నెలలు	2729	31.20	29.12.81 సా.3గం. వరకు	30.12.81 సా.3గం. వరకు	30.12.81 సా. 3.30 గం.లు.
2.	అంబాజిపేటవద్ద టెలిఫోన్ ఎక్స్ఛేంజి భవనము అవరణలో క్వెవు I ఒకనెంబరు, క్వెవు II ఒకనెంబరుకాలర్టర్లు నిర్మించుట.	77133	4 (నాలుగు) నెలలు	1929	20.80	29.12.81 సా. 3గం. వరకు	30.12.81 సా. 3గం. వరకు	30.12.81 సా.3.30 గం.లు

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938 - 1972)

గంటల పంచాంగం

శ్రీ దుర్మతి నామ సం. పార్శ్వతిథి బహుళ పంచమి
1981 వ సం. డిసెంబర్ 17 గురువారం బహుళ పంచమి రా. 11—02, పూర్వాహ్ణం రా. 12—06, వర్జ్యం ఉ. 7-45 ల 9—23 కు.
1981 వ సం. డిసెంబర్ 18 శుక్రవారం బహుళ అష్టమి రా. 11 43, ఉ. 9. రా. 1-21, వర్జ్యం ఉ. 7—40 ల 9 21 కు.

ఉరుకేయని యొసరించిన పరవర యుపేయము తన మనంబునకగు దా
వొరులకు మి సేయుకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్
[మహాభారతము[

[illegible] బహుళి సమి [illegible]

పోలాండులో పరిస్థితి

పోలాండులో కమ్యూనిస్టు పార్టీ అధికారులూ, సైన్యాధికారులూ ఒకటయ్యారు. ఇంగ్లీషులో "సాలిడారిటీ" అనే పేరు కల కార్మిక సంఘంవారు విరిద్దరిని ఎదిరిస్తున్నారు. పోలాండులో మీరుతరి పరిపాలన మొదలయిన తరవాత సైనికులకీ, కార్మికులకీ మధ్య ఘర్షణలు ఎక్కువ అవుతున్నట్టు కొన్ని వార్తలు సూచిస్తున్నాయి. ప్రస్తుతానికి సైనికాధికారులదే పయిచెయ్యిగా ఉందని కొందరు అంటున్నారు వ్యవసాయదారులలో అత్యధిక సంఖ్యాకులు మీరుతరివారినే బలపరుస్తున్నారనికూడా ఇటువంటివారు అంటున్నారు. అయితే, కార్మికులు పట్టుదలతో తాము తలపెట్టిన సమ్మెలు చేస్తున్నారని కొన్ని వార్తలు తెలపుతున్నాయి. పోలాండులో రోమన్ కాథలిక్కుల సంఖ్య ఎక్కువ మతాధికారులు సమ్మెలని అంతగా బలపరచటంలేదు. అందుచేత సమ్మెలపట్ల జన సామాన్యంలో అసంతృప్తి ఏర్పడినదని చెప్పబడుతోంది. సైనికులు సమ్మెదారులమీద తుపాకులు పేల్చేదాకా పరిస్థితులు పరిణామం చెందాయని పోలాండు నుంచి గాంభీర్యంగా వెలువడే వార్తలు తెలపుతున్నాయి. పోలాండు సేనలతోబాటు రష్యా సేనలు కూడా పోలాండుని ప్రవేశించాయన్న భయంతో భయటివారు ఎందరో సంఘటితమైన కార్మికులకి సంయమనం బోధిస్తున్నారు పాశ్చాత్య దేశాలవారి వైఖరి ఏమిటో అంతర్జాతీయ తెలియటంలేదు కాని రష్యా అనుకూలంగా ఉండేవారు అప్పుడే అమెరికావారి వైఖరిని ఖండిస్తూ వ్యాఖ్యానాలు చేస్తున్నారు. పోలాండుకి ఆహారధాన్యాల సరఫరాలు ఆపివెయ్యటం అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రభుత్వం నిర్ణయించుకుంటుదేట అనలే కోరికతో బాధపడుతున్న పోలాండు ప్రజలు ఎంతకాలం ప్రభుత్వాన్ని ఎదిరించి ఉద్యమాన్ని బలపరుస్తారో చెప్పటం కష్టం, కాని ఏప్పుడో అప్పుడు రష్యావారు పోలాండుకి తమ సేనలని పంపినా ఆశ్చర్యంలేదు. ఆఫ్ఘనిస్తాన్ తరవాత పోలాండు విషయం గమనించతగిన విషయం. కొన్ని రష్యా సేనలూ పోలాండులో దిగాయన్న వార్తలు వస్తున్నాయి కాని సవివరాలు స్పష్టంగా తెలియటంలేదు.)

జాతీయ నిరాకరణ

భారతదేశంలో నేరాలు రోజు రోజుకీ ఎక్కువ అవుతున్నాయనీ [illegible] వాటిని వెలబడుతున్నాయి. నేరాలు ఎక్కువ జరుగుతున్నవాటి సంఖ్యని వీలయినంతదాకా తగ్గించటం అనంతరం. విమానాలు మళ్ళింపబడుతున్నాయి; రైలు బళ్ళలో దోపిడీలు అధికం అవుతున్నాయి; హరిజనులమీద అత్యాచారాలు నియతం ఎక్కువ అవుతున్నాయనిపిస్తుంది; నేరాలు చేసే వారికి అధికారంలో ఉన్నవారి ఆదరణ లభిస్తోందని కొందరి అనుమానం. ఈ పరిస్థితులని అన్నిటినీ దృష్టిలో ఉంచుకుని కాబోలు రాష్ట్రప్రభుత్వంవారు జామీను నిబంధనలని మరింత కఠినం చేద్దామని అనుకుంటున్నారు. కొన్నిరకాల నేరాలు చేసిన వారికి జామీను ఇవ్వరాదని ప్రభుత్వంవారు అనుకుంటున్నట్లు తెలుస్తోంది. నేరాలని అరికట్టడానికి ప్రభుత్వంవారు సంకల్పించుకొనటం ముదావహం. కాని, విచారణ లేకుండా, జామీను లేకుండా నిందితులని కారాగృహంలో ఉంచటం సరికాదనిపిస్తుంది. ఉన్నత పదవులలో ఉండేవారు కొందరు తమఅధికారాన్ని దుర్వినియోగం చెయ్యవచ్చు. ఇటువంటిది ఏదీ జరుగకుండా మామూలుగానే బాధ్యత అందరిమీదా ఉంటుంది. అత్యవసరపరిస్థితి లేదా ఎమర్జెన్సీలో జరిగినదంతా నేడు ఒక పీడకల మాత్రమేనని కొందరి అభిప్రాయం. తొందరపడి పాత ఇబ్బందులని తిరిగి సృష్టించుకొనడం మందిదికాదేకాదు. మాజీ న్యాయమూర్తి శ్రీ కృష్ణయ్యర్ మొన్న చేసిన ప్రసంగంలో పేదలకి సంరక్షణ అవసరం అన్నారు. ఆయన కోరిన సంరక్షణకి రాష్ట్రప్రభుత్వంవారు తలపెడుతున్న విధానాలు ఉపయోగపడవనే అనిపిస్తుంది. నేరాల వెల్లడింపుకి కూడా పత్రికలు సాయపడగలవు. అన్యాయాలని బయటపెడదామని అనుకునేవారు పోలీసువారి ఛాటికి తట్టుకోలేకపోవచ్చు. ఏది ఏమయినప్పటికి కారణం చెప్పకుండానే నిర్బంధించే అధికారాన్ని ప్రభుత్వంవారికి ఇవ్వటం శ్రేయస్కరం కాదు.

పాకిస్తాన్ సైన్యాల యుద్ధ కౌశల్యం!

భారత దేశానికి పాకిస్తాన్‌పై ఎలాంటి వైరం గాని పగ గాని లేవు. కాని పాకిస్తాన్ ప్రజలు తమకు ఒకప్పుడు టీకాపాయం వెల్లడించినప్పుడల్లా భారత దేశాన్ని తిట్టుకుంటూంటారు. కారణం అస్సాం రాష్ట్రములో బాగా వండే తేయాకు వారికి తాగటానికి తగినంత అవకాశం లేకుండా తీసుకుంటుంది. అలాగే తమలపాకు వేసించినప్పుడు కూడా పాక్ ప్రజలు భారత ప్రభుత్వాన్ని నిందించక మానరు. పాకిస్తాన్ ప్రజలకు తమలపాకు ఉత్పత్తి చేసే తూర్పు పాకిస్తాన్ వారికి లేకుండా పోయింది భారతదేశమేనని వాళ్ళు అభిప్రాయం. మూడున్నర దశాబ్దాల క్రితం బ్రిటిష్‌వారు స్వాతంత్ర్యం ఇచ్చినప్పుడు దేశ విభజనలో పాకిస్తాన్ ప్రభుత్వం అస్సాం, పంజాబ్ రాష్ట్రాలు కూడా తమకు రావాలని కోరుకున్నది. పాకిస్తాన్ ప్రజలలోని మూడు తరాల వాళ్ళు భారతదేశంపై కక్ష పెంచే ఉద్దేశ్యంలో ఉంటారు. స్వాతంత్ర్యానికి ముందున్న తరం వారు నిరాశలో పాకిస్తాన్‌కి అస్సాం, పంజాబ్ రాష్ట్రాలు రాలేదని ఇప్పటికీ బాధపడుతుంటారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పుట్టి పెరిగిన మధ్య తరం వాళ్ళు కాశ్మీర్ భూభాగం తమదేనని, భారత ప్రభుత్వం దానిపై దురాక్రమణ జరిపిందని అభిప్రాయ పడతారు. ఒక దశాబ్దం క్రితం పుట్టిన తరం వాళ్ళు భారతదేశం బంగ్లాదేశ్‌ని పాకిస్తాన్ నుండి విడగొట్టిందని ఆగ్రహం చెందుతారు. ఈ విధంగా పాకిస్తాన్ ప్రజల దృష్టిలో భారతదేశం బద్ధ శత్రువు. అందుకే కీర్తిశేషుడు జుల్ఫికర్ అలీభుట్టో పాకిస్తాన్ భారత దేశంపై వెయ్యి సంవత్సరాల సమరం జరుపుతుందని ప్రకటించాడు.

భారతదేశం ఎన్నిమార్లు అభ్యంతరం తెలిపినా అమెరికా పాకిస్తాన్‌కి అత్యంత ఆధునికమైన మారణాయుధాలను సరఫరా చేస్తూనే వున్నది. ఏషియాలో ఆయుధాల పేకరణ ఎక్కువైన కొద్దీ శాంతికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంటుంది, కాని కేవలం ఆయుధాలు సమకూర్చుకున్నంత మాత్రాన విజయమంతా తమదేనని వీరేం భావించడంలేదు. ఆయుధాలతో బాటు సైనిక బలాన్ని ఉత్సాహం కొరవడకుండా చూడటం ముఖ్యం. ప్రజల నిర్బంధం, మనో ధైర్యం యుద్ధ సమయంలో పోరాడే సైనికులకు అండగా నిలుస్తాయి. అలాంటి సమయంలో ప్రభుత్వాధినేతలు తాము చేపే ప్రకటనలు ఎంతో అప్రమత్తతతో చేయవలసి వుంటుంది. దేశ భద్రతకు ముప్పు వాటిల్లినప్పుడు భారత ప్రజలంతా ఒకే గ్రంథిపై నిలిచి, తమ శక్తులు అలాంటి ప్రమాదాన్ని ఎదుర్కొని గెలవదే చరిత్రలో అనుభవం వలన తెలిసిన విషయం. 1962,1971 లోని సంఘటనలే ఇందుకు ఉదాహరణలు.

రక్షణ దళాల అధికారులు సైనిక బలాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తుంటారు. ఎదురు వారి బలాన్ని అతి తక్కువగా అంచనా వేసుకోవటం, శత్రువుపట్ల కూడా అంతే తప్పు అవుతుంది. దేశపు సైపరిక్ష, భౌగోళ స్థితిగతులు కూడా యుద్ధ సమయంలో కొన్ని కూలంగాను, కొన్ని ప్రతి కూలంగాను ఉంటాయి. ఆ పరిస్థితులు కూడా యుద్ధ నైపుణ్యంలో, వ్యూహంలో ఎంతగానో ఉపయోగ పడతాయి. కొన్ని సమయాల్లో సిద్ధాన్ని కూడా కలుగజేస్తాయి. ఒకప్పుడు పాకిస్తాన్ అధినేత అయూబ్ ఖాన్ సుదూర యాత్రగా ఢిల్లీపరకు నడుచుకుంటూ వెళ్ళి వస్తామని తరాపికారు. కాని అది అతను అనుకున్నంత తేలికగా జరగలేదు. పాకిస్తాన్ ఇస్రాయేల్ లాగ వ్యవహరించాలని కొందరి ఆంచనా. నిజానికి పాకిస్తాన్ ఇస్రాయేల్ ఎన్నటికీ కాబోదు. పాకిస్తాన్‌కి "మోషే దయాన్" "గోల్డామేర్" "స్వాటన్" వంటి నాయకులు లేరు. వెనుకటి యుద్ధపు రికార్డు పరిశీలిస్తే పాకిస్తాన్ పటిమ ఎంతటిదో తెలిసిపోతుంది.

యుద్ధ సమయంలో భౌగోళికంగా పాకిస్తాన్‌కి లాభదాయకమైన కొన్ని అంశాలు ఉన్నాయి. పాకిస్తాన్ సరిహద్దులు, అర్థవృత్తాకారంలో భారత భూభాగానికి సమీపంలోనే ఉన్నాయి. పాకిస్తాన్వారు ఎటు కావాలంటే అటు సంచరించటానికి వీలు పడుతుంది. భారతదేశం లాగ తూర్పు రంగంకుంటి ఎత్తిపొడవటానికి లేదా దక్షిణ భాగం నుంచి ఉత్తరానికి ఎక్కువ దూరం సైనిక దళాలు కదలవలసిన అవసరం లేదు. పాకిస్తాన్‌కి సైనిక బలాన్ని పెంచాలనుకుంటే వీలున్నా, దానికి కూడా వ్యవస్థలు కూడా లేకపోలేదు. ముఖ్యమైన పారిశ్రామిక కేంద్రాలు, కర్మాగారాలు, బ్రిడ్జిలు, పట్టణాలు సముద్రానికి ఇటువంటి వన్ని 30—40 కిలోమీటర్ల పరిధిలోనే వున్నాయి. యుద్ధ సమయంలో వాటన్నిటిని వాయు సేన దాడులనుండి కాపాడుకోవటం పాక్ ప్రధాన అవుతుంది. భారత సరిహద్దులలో పంట పొలాలు ఉండటం, ప్రజా వాసం ఎక్కువగా ఉండటంవలన యుద్ధ సమయంలో ఈ ప్రాంతాల ప్రజలందరు దేశ మధ్య భాగంలోకి తరలి వెళ్ళుతారు. వారిని అదుపు చేయటంలో పాక్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులను ఎదుర్కొనాల్సి వుంటుంది. 1965లో ఈ సమస్యతో జనరల్ అయూబ్‌ఖాన్ తిక్కు తన్ని మన స్వయార్యాన్ని కోల్పోయాడు అమెరికా వలన వలన పాకిస్తాన్‌కి భారతదేశం కంటె, 1965 లో ట్యాంకుల సంఖ్య మనాడు రెట్లు ఎక్కువగా వుండేది. ఆ బలం చూపుకుని గ్రాండ్ ట్రంక్ రోడ్ వేదిని పరవారి ఢిల్లీ ఎర్రకోటలో పాగా వేయవచ్చని పాక్ ఆంచనా వేసుకున్నది. కాని అలా జరగలేదు సరికదా, తామే మెందిరిగి నిష్క్రమించాల్సి వచ్చింది. ఆ యుద్ధం తరువాతనే భారత రక్షణ దళాలు తమ ట్యాంకులు పాతవని తెలుసుకుని, రష్యన్ ట్యాంకులతో పూర్తిగా ట్యాంకు బలాన్ని మార్చి వేయవలసి వచ్చింది. పాకిస్తాన్‌కి ప్రత్యేకమైన '19 బలూచీ' ప్యారాట్యూట్ దళం కూడా ఉండేది. ఈ దళం కాబలసినన్ని ఆయుధాలు కలిగి, మిగతా దండులాగ భారత భూభాగం పై దిగటానికి సిద్ధపడింది. జీపులూ వంటి బ్రిడ్జిలను, సైనిక కేంద్రాలను నాశనం చేయటంలో ఈ దళం ప్రత్యేక శిక్షణ పొందినది. మొదటే ప్యారాట్రూపర్లు పంజాబ్‌లోని పొలాలలో దిగినప్పుడు రైతుల చేతుల్లోనే పట్టుబడి పోయారు. ఇక పాక్ ఆ దళాన్ని ఉపయోగించే ప్రయత్నాన్ని విరమించుకున్నారు.

1971 లో పాకిస్తాన్ వద్ద నిరేజు విమానాలుండేవి. డిసెంబరు 3వ తేదీ భారత భూభాగంపై ఇజ్రాయేల్ లాగ మెరుపు దాడి జరిపింది. ఆ దాడిలో పఠాన్‌కోట వద్ద ఒకే ఒక భారత విమానం నష్టపోయింది అదికూడా యుద్ధ విమానం కాదు. వ్యవసాయ శాఖలో వ్యవసాయ రక్షణ నిమిత్తం ఉపయోగించే విమానం. అది అసలైన విమాన యుద్ధం ప్రారంభమైన నప్పుడు పాక్‌వి రెండు పెటేల్ విమానాలు నాశనమైపోయాయి. తానికే లియ్యనది విమాన స్క్వాడ్రన్ అంతా ఇస్రాయేల్ పారిపోయింది. యుద్ధ విరమణ అంతా జరిగాక గాని తిరిగి రాలేదు.

తూర్పు పాకిస్తాన్ భూభాగంపై జరిగిన యుద్ధంలో పాక్ సైనికులు తమ ధైర్య సాహసాలను ప్రదర్శించలేక పోయారు. బంగ్లాదేశ్‌లో గల సరులు, ఇతర అడ్డంకుల వలన పాకిస్తాన్ సైనిక దళం కనీసం మూడు నెలల పాటు భారత సైనిక దళాలను అడ్డగిలిగి ఉండాల్సింది. కాని మూడు రోజులలో 90 శాతము సైనికులు ఆయుధాలతో లొంగిపోయారు. దానివలన పాక్ సైనిక దళాల ధైర్య సాహసాలు ఎంతటివో తెలిసి పోయింది. ఇస్రాయేల్, వియత్నాం యుద్ధాలలో వలె సైనికులు ప్రాణ త్యాగం చేయలేదు.

అమెరికా పాకిస్తాన్‌కి సరఫరా చేసిన యుఫ్ 16 విమానాలను నడపటానికి కావలసిన సైలట్లకు శిక్షణ ఇవ్వటానికి మెహరా సంవత్సరం పడుతుంది, అన్ని స్క్వాడ్రన్లు యుఫ్. 16 విమానాలను తయారు చేయటానికి పాకీకి 1985 వరకు సాధ్యపడదు, భారత దేశపు క్రొత్త వాయు సేనాధిపతి "దిల్ బాన్ సింగ్" చెప్పినట్లు కేవలం విమానాల సంఖ్య గాక వాటిని ఉపయోగించే సైలట్ల శక్తి సామర్థ్యాలు సైననే విజయావకాశాలు ఆధారపడి వుంటాయి.

రెండు దేశాల ఆయుధాలపై అదుపు విధించే ఒప్పందంపై పాకిస్తాన్ ప్రస్తావిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి ఇది శుభ సూచకమే, కాని అటువంటి ఒప్పందాన్ని అమలు జరపటం ఎంత వరకు సాధ్యం? అనే విషయం పై సైనికాధికారుల లో అనేక సందేహాలు ఉత్పన్నమవుతున్నాయి.

— గోపాల్

ఒడిస్సీ నృత్యంలో 'నవరసభావిత' శ్రీమతి సంజుక్త పాణిగ్రహి

మనోరంజకమైన ఒడిస్సీ నృత్య ప్రదర్శన

మనుష్య నృత్యములకు భరతముని నాట్యశాస్త్రము. తల్లి ఆ పిల్లల్లో ఒడిస్సీ నృత్యము ఎంతయను ముద్దులాడ అనుటలో సందేహములేదు. ప్రతి భంగిమలోను, తదితరమును మనాడు 'వంపులుగా సొంపుగా నృత్యములో కనుల సందువుగా గోచరించును. శ్రీమతి సంజుక్తపాణిగ్రహి ఒడిస్సీ నృత్యములో మకుటములేని మహారాణి. విదేశాలలో ఎన్నో నగరాలలో ప్రదర్శన నిచ్చి మెప్పులను అందుకున్న విదుషీమణి కళాసారథి అధ్యక్షురాలు శ్రీ వెంకట్ఓమ్ ప్రతిభ బస్తీ విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ నరేంద్ర రెడ్డి నాయకత్వంలో సెక్రటరీయేట్ వరకూ వూరేగింపు వెళ్లింది.

ముఖ్యమంత్రిని కలసి మెమొరాండం సమర్పించి, మంత్రి శ్రీ పి. జనార్దనరెడ్డితో విద్యార్థి నాయకులు చర్చలు జరిపారు.

ఈ నెల 16 న అధికారులతోనూ, యూనియన్ నాయకులతోనూ కలసి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు.

పేతబస్తీనుండి బస్ సౌకర్యము, సుమిరాబాద్ ఐ. టి. ఐ. కి హాస్టల్ వసతి కల్పించమన్నట్లు మంత్రితెలిపారు.

రాజధాని వార్తలు

నగర హోంగార్డుల వార్షికోత్సవం

నగర హోంగార్డులు 19వ వార్షికోత్సవాన్ని యుటీవల గోషామహాల్ పోలీసు స్టేడియంలో జరుపుకున్నారు. హోంశాఖ మంత్రి శ్రీ పి. జగన్నాథరావు గౌరవ వందనం స్వీకరించారు. ఈ పరేడుకు కంపెనీ కమాండర్ జి. లక్ష్మీనరసయ్య నాయకత్వం వహించారు.

పోలీసు డైరెక్టరు జనరల్ శ్రీ ఎం. వి. నారాయణరావు ఈ వందనంగా హోంగార్డుల నుద్దేశించి ప్రసంగిస్తూ, హోంగార్డుల కృషి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల జంటనగరాలలో మత కల్లోలాలు జరిగిన సమయంలో హోంగార్డుల సేవలను ఆయన ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాలలో నివారణకోసం హోంగార్డు ఉద్యమాన్ని ప్రదేశ పెట్టవలసిన అవసరం వుందనీ, పోలీసులను ఇతర ముఖ్యమైన విధులకు వినియోగించవచ్చునని ఆయన అభిప్రాయ పడ్డారు.

హోంగార్డుల క్రమశిక్షణ, పరేడునిర్వహించిన తీరును హోంమంత్రి అభినందించారు. గ్రామీణ ప్రాంతాలలో హోంగార్డులను ప్రవేశపెట్టవలసిన అవసరాన్ని హోంమంత్రి అంగీకరిస్తూ ఈ విషయాన్ని అధికారులతో సంప్రదిస్తానని అన్నారు. హోంగార్డుల సంఖ్యను 11 వేల నుండి 14 వేలకు పెంచేలవత్యకతను నొక్కి చెప్పారు. ప్రస్తుతం వీరి సంఖ్య 8 వేలు మాత్రమే.

కవాతు అనంతరం అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఆదుకోవడం, ప్రథమచికిత్స చేయడం, ప్రకృతివైపరీత్యాలనుండి ప్రజలని రక్షించడంలో హోంగార్డులు జనానికి సహాయపడ్డారని హోంగార్డులు ప్రజలు అభినందించారు. ఈ ప్రదర్శనలు ప్రజలు తిలకించారు.

నగర పోలీసు అధికారులతోపాటులనేక మంది ప్రముఖులు కూడా ఈ పరేడుకు హాజరయ్యారు.

ఆలిండియా టెనెంట్స్ అసోసియేషన్

జంటనగరాల టెనెంట్స్ అసోసియేషన్ వారు అఖిల భారత టెనెంట్స్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేసారు. ఈ సంఘానికి లయా దిగువవారు ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు (ప్రెసిడెంట్) శ్రీ జిజన్, కార్యదర్శి (శ్రీ జారిజిన్, కోశాధికారి, —రమేష్ చంద్రగుప్త, సభ్యులు— మదన్‌లాల్, గోపాల్ కృష్ణ, బాబూరావ్, ప్రధాన అధికారి— శ్రీ ఎ. కె. ఇన్.

జనతాపార్టీ నిర్ణయానికి హర్షం

రాష్ట్ర జనతాపార్టీ కార్యదర్శి మంత్రి శ్రీ పి. గోపాల్ రెడ్డి ఒక ప్రకటన చేస్తూ, ఇందిరాకాంగ్రెస్ ప్రత్యర్థివారు పార్టీ జాతీయ స్థాయిలో కమ్యూనిస్టులను [illegible]

పోస్ట్‌మన్ ఉద్యోగంపట్ల స్త్రీల అనాసక్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 16 :

పోస్ట్‌మన్ ఉద్యోగానికి దరఖాస్తులు పెట్టుకునే మహిళల సంఖ్య పెరిగితే తప్పక సంతోషమేనని కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ పి. ఎం. స్టీఫెన్ మంగళవారం నాడు లోక్‌సభలో చెప్పారు.

పోస్ట్‌మన్ ఉద్యోగాలలో మహిళలు 0.5 శాతం మాత్రమే అంటున్నందుకు ఒక సభ్యులు అసంతృప్తి వెలిబుచ్చినపుడు స్టీఫెన్ సమాధానం అన్నారు.

పోస్ట్‌మన్ ఉద్యోగానికి అభ్యర్థుల ఎంపిక, శిక్షణలు అన్నీ జరుగుతుందని తరువాత శ్రీ [illegible] ప్రకటించడం చేశారు మంత్రి [illegible]. [illegible] ఉద్యోగంలో [illegible] అయితే ఎవరికీ బలవంతంగా [illegible] అని ఆరుగురు అన్నారు.

పంచాంగం

17-12-1981 గురువారం

శక సం. 1903 దుర్మతి సం.-26

* మేషం : శ్రమకు తగిన ఫలితం, ప్రశంసలతో ఆదాయం, ఆశించిన విధంగా పదోన్నతి, కొందరకు, క్రీడారంగము వారికు, రాజకీయంగా కొందరకు ప్రాధాన్యం చేకూరగల దినం.
* వృషభం : ఆనందం, కుటుంబంలో సంతోషం, సంతాపం మూలాన చక్కని సలహాలు, వ్యాపారం చేసేవారైతే, ఆశించిన విజయానుకూలత సంభవం.
* మిథునం : మీకున్నబలం, అధికారుల ప్రోత్సాహం, రావలసిన పైకం సాయంకాలానికు చేతికందే మార్గం, ఒకానొక విధంగా కార్యాలలో అనుకూలత సాధింపగలవారు.
* కర్కాటకం : మేలైన పరిస్థితి, నిరాశయమూ లాభ లబ్ధి, నెరవేరదేమో! అనుకున్న వ్యవహారం శుభంగా పరిణమించుట, రాజకీయంగా మేలు సంభవించుట సంభవం. ఆరోగ్యలోపం లేదు.
* కన్య : నాలుగువిధాలా మేలు జరగటం, అయినవారి సంబంధం సానుకూలపడే మార్గం లేకపోలేదు. ఏదైనా మాతనోద్యోగం సత్ఫలదాయకంగా నున్నది.
* తుల : విద్యార్జనా విధానంలో ప్రగతికి సమయమే. మీతో సహకరించే వారుంటారని గమనించాలి. ఒకానొక విషయంలో సాయంకాలానికి మీకు మే సంభవం.
* వృశ్చికం : అనుకోకుండా ఒకానొక వ్యవహారంలో మీకు సర్వాను కూలత సంభవం. మీ అభీష్టం నెరవేరేదినం వాపారమే మరు చేసేవారైతే అనేక విధాల మేలు సేకూరగల దినం.
* ధనుస్సు : రచనా విధానం సానుకూలత నందగలదు. 'ఆకాశవాణి' లాంటి సంస్థలలో అనుకూల వాతావరణం సమకూరుతుంది. ఆరోగ్యలోపం లేదుగాన శ్రమించి జాగరూకతతో మేలు కోరుతారు.
* మకరం : మీరుచేసే పనితో ధనాదాయమున్నదనీ, మీకు సాహిత్యరంగంలో అవకాశం ఏర్పడగలదనీ, మీ శ్రద్ధాసక్తులు అవసర ఒకానొక వ్యవహారం మరకరంగా నెరవేరగలదని గ్రహించాలి.
* కుంభం : విద్యార్థులకు మూతబడిన కాళాశాలలు, రంగస్థలనటులకు, అవార్డులు, చిత్రరంగ కథనంలో లబ్ధి, చేకూరటం, రచయితలకు అనుకోని అవకాశాలు లభించగలవు.
* మీనం : వ్యాపారం చేసేవారైనా, వ్యవహారం ఏదైనా పరిష్కారంలో జరుగవలసిన పనులు, కోర్టు వ్యవహారం ఏదైనా ఉంటే ఏలాంటి తొందరపడకుండబోతనీ గ్రహించాలి. శ్రమించాలి.

విద్వాన్ కోటసత్యనారాయణశాస్త్రి

మా ఊరి సమస్య

(ఈ క్రింది మావూరి సమస్య పంపిన వారందరికీ ఒకవేళ రోజూ పాటు 'ఆంధ్రపత్రిక' పంపుతాము. రాష్ట్రాన్నిబట్టి విజయవాడ, హైదరాబాద్ టిడిపిన్‌లలో ఏదో ఒకటి పంపుతాము. ఈసమస్య పోస్టు కార్డులపై మాత్రమే వ్రాసి పంపాలి.

పూడూర్

మా ఊరిలో ఆడవారికి పాయఖానా సదుపాయం లేదు:

జోషి యశోదకృష్ణాచార్, పూడూర్, గద్వాల తాలూకా (మ. వ.)

కామనూరు

మా ఊరివద్ద కుందూ నదిమీద వంతెన నని మొదలుపెట్టారు. పది సంవత్సరాలయినా పూర్తి కాలేదు.

నంద్యాల కళ్ళ యిరెడ్డి, కామనూరు, పొద్దుటూరు తాలూకా (కడప)

గుంటుపల్లి

2000 జనాభాకల మా ఊరిలో గ్రంథాలయం లేదు.

పాలకోడేటి సత్యనారాయణమూర్తి, పిన్నబోయిన గోపాలంగారి ఇంటిముందు, గుంటుపల్లి, విజయవాడ తాలూకా, (కృష్ణా)

లలితలావణ్య సుకుమార సౌందర్యంగా మలచబడిన రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి అపురూప విగ్రహాలు

వేములవాడ వేణుగోపాలస్వామి ఆలయం

దివిసీమ పాడి పంటలకు మాత్రమే ప్రసిద్ధికాక ఎందరో కళాకారులు, ప్రముఖ వాగ్గేయకారులైన మహాకవి క్షేత్రయ్య, కూచిపూడి సిద్ధేంద్ర యోగులు జన్మించిన ఈ దివ్యమైన సీమలో చరిత్ర ప్రసిద్ధి చెంది, అపురూపమైన శిల్ప సంపద గల్గిన దేవాలయములకు కూడా కొదవలేదు. వీటిలో ముఖ్యంగా దక్షిణ కాశీ అని పిలువబడే హంసల దీవిలోని వేణుగోపాలస్వామి ఆలయము; పెద్ద కళ్లేపల్లిలోని నాగేంద్రస్వామి ఆలయము, మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయము కృష్ణాతీరమందున్న ఆంధ్ర మహావిష్ణు ఆలయములు ఎంతో ప్రాచీనమైన, ఒక్కొక్కదానికి ఒక్కొక్క విశిష్టమైన చరిత్ర గల్గియున్నవి. దివితాలూకా నడిబొడ్డున క్షేత్రయ్య జన్మించిన మొవ్వ గ్రామమునకు రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న వేములనుడ గ్రామములోని శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయమునకు కూడా ఒక ప్రాచీన చరిత్ర ఉన్నది.

సుమారు 400 సం. పూర్వం చల్లపల్లి జమీందారీ ఆజమాయిషీ క్రింద ఉన్న వేములనుడ గ్రామపరగణా పెత్తందారయిన సుబ్బారాయుడిగారింటికి ఒక సాధువువచ్చి దప్పికతీర్చమని కోరినట. అంత సుబ్బారాయుడిగారి సతీమణి ఒక వెండి పాత్రలో మజిగను తెచ్చి ఆసాధువుకిచ్చగా ఆ పాత్రనందుకుని, తన స్నానాదికార్యక్రమములకు తటాకము, పూజాకార్యక్రమము నిరహించుటకు దేవాలయము, వసతికొరకు బ్రాహ్మణుల నివాసములనుగూర్చి ఆమెను ప్రశ్నించగా :

"ఇది కుగ్రామమైనందున ఈ ఊరిలో ఆవేమియు లేవని" ఆమె బదులిచ్చిన వెంటనే ఆ సాధువు తన చేతిలోని మజ్జిగవున్న వెండిపాత్రను నేలపై విడిచి, మవునంగా అచటినుండి వెడలిపోయినట.

జమీ కార్యక్రమములపైన ప్రక్క ఊరెళ్ళిన సుబ్బారాయుడుగారు తిరిగి వచ్చి, భార్య ద్వారా విషయం విని సందేహ నివృత్తికై అందుబాటులోఉన్న మొవ్వ గ్రామములోని పండితులను కలుసుకుని విషయం వివరించగా, వారు దేవాలయము, చెఱువు, బ్రాహ్మణులు లేని గ్రామము స్మశానముతో సమానమనియు క్రేష్ఠులైనవక్తులు అలాంటిచోట వచ్చి మంచితీర్థం కూడా ముట్టరని, అందుకే ఆ సాధువు అలా ప్రవర్తించి వుంటారని వివరించిరి.

ఆ విషయం విన్న సుబ్బారాయుడుగారు ఎంతో బాధపడి, గ్రామాధికారిగా తక్షణం ఆ లోపం సవరించటానికి కంకణబద్ధులై ఆ గ్రామానికి చెందిన శ్రీ పుల్లయ్య అనే ధనవంతుని సహకారముతో ప్రథమంగా చెరువును, తరువాత అక్కడున్న పొదుపడిన మూతుల నుండి రాయిని వెలికి తీయించి అత్యంత కళాత్మకైనవుణ్యంతో దేవాలయమును నిర్మించిరట. ఇతర గ్రామముల నుండి బ్రాహ్మణులను రప్పించి, వారికి కొంత భూమిని కేటాయించి. వారికి స్థిరనివాసమేర్పరచిరట. ఇంతచేసినా ఆనాడు అరుదుగా ఉండే శిల్పులు అందుబాటులోలేక చాలా కాలము విగ్రహములు లేకుండా ఆ దేవాలయము దేవుడులేని గుడిగా మిగిలిపోయినదట.

ఒకరోజు జమీ దర్బారుకెళ్లిన సుబ్బారాయుడుగారు విగ్రహ సమస్యను గూర్చి కాకతాళీయంగా దర్బారులో వివరించగా, అంతట ప్రస్తుత రేపల్లె తాలూకాలోని జంపని గ్రామ పెత్తందారు ఈ విషయం విని, మా గ్రామములో అనేక పాడుబడిన దేవాలయము లున్నవనియు, వాటిలో రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఆలయములోని విగ్రహములు శ్రీకృష్ణదేవరాయల కాలం నాటివనియు, నిత్య దీప ధూప, నైవేద్యములులేక శిథిలావస్థలో ఉంచేకన్నా, మీరు తీసుకెళ్లి పూజాధికములు కల్గించుట పుణ్యమని చెప్పటతోపాటు, ఒక పట్టాన ఆ గ్రామస్తులు విగ్రహాల్ని తరలించటం ఒప్పుకోకపోవచ్చని, అందువలన, రహస్యంగా ఆ విగ్రహాలను తీసికెళ్లమని సలహా యిచ్చెనట.

అంతకు పూర్వమే వర్తకరీత్యా జంపన గ్రామములో ఉన్న మరికొందరి వేములనుడ వాస్తవ్యుల సహకారముతో ఒక రాత్రి స్వామివారిని తరలించుకువచ్చే ప్రయత్నంలో విగ్రహాల్ని పొమనటం మండి విడదీయుటలో తెల్లవారిపోవచ్చినది. అప్పటికి స్వామివార్ని మాతమే విడదీయుట జరిగినదట. ఆ గ్రామస్తులు చూడకుండా ఆ తెల్లవారిఝామునందే స్వామి విగ్రహాన్ని శ్రీకాకుళంనందు గల కృష్ణాతీరంలోని యినుక మేటలలో విగ్రహాన్ని దాచి, మరునాడు రాత్రి మిగిలిన విగ్రహాల్ని తెచ్చుటకు జంపనవెళ్లగా అక్కడ గ్రామస్తులు బందోబస్తుచేసి యున్నందున అవకాశం లేదని తలచి. కృష్ణాతీరంలో దాచిన స్వామి విగ్రహాన్ని మా తమే తీసికువచ్చి శాస్త్రయుక్తంగా ప్రతిష్ఠ జరిపించిన తరువాత ఆ ఆలయము 50 సంవత్సరముల క్రితంవరకు మంచి వైభవంగా వెలుగొందినదట. కాలక్రమంలో ఆ దేవాలయం క్రింద ఉన్న ఆస్తిపాస్తులు పరిరక్షణకోసం, సరైన పోషణలేక మరల జంపన గ్రామంలో ఉన్నట్లుగానే, ఇక్కడకూడా శిథిలావస్థకు చేరుకున్న ఈ ఆలయ శిథిల మండపము భిక్షువులకు నివాసంగా మారినది. ఒక రోజు దాదాపు నలభై మంది బిక్షగాళ్లు ఆ మండపము నుండి బయటికి వచ్చిన కొంది క్షణములకే పెద్ద పెట్టున కూలిపోయినది. వాళ్లు బ్రతికి బయటపడినది కేవలం వేణుగోపాలుని మహిమవలననే అని స్థానికుల నమ్మకం.

ఈ దేవాలయంలోని మూలవిరాట్టు విగ్రహం అత్యంత లలిత, లావణ్యంతో చాలా సుందరముగా మలచబడినది. ఇంతటి సుందరమైన శిల్పకళా నైపుణ్యం గలిగిన విగ్రహాలు ఇక్కడ ఒకటి, రెండవది పశ్చిమ గోదావరిజిల్లా ర్యాలీ గ్రామంలోని "మోహిని" విగ్రహాలు మాత్రమే మన రాష్ట్రంలో ఉన్నవట. ఇంతటిఅపురూపవరిష్ఠ కల్గిన వేములనుడ వేణుగోపాలస్వామి ఆలయం శిథిలమయ్యే స్థితిలోఉంటే కాపాడదలచి ఆలయ జీర్ణోద్ధరణ సంఘాన్ని స్థాపించిన ఉదారులైన ఆ గ్రామస్థులు, ఎంతో భక్తి పరులతో, వ్యయప్రయాసలతో వివిధ సంస్థలు, వ్యక్తులనుండి సేకరించిన విరాళములతోను, తిరుమల తిరుపతి దేవస్థానమువారిచ్చిన 32 వేల రూపాయలతోను వెరశి లక్షా డబ్బై వేల రూపాయల ఖర్చుతో ఆలయాన్ని పునర్నిర్మించి ధార్మిక దేవాదాయ శాఖవారి సహకారముతో జంపనలో మిగిలిపోయిన రుక్మిణీ సత్యభామల విగ్రహాల్ని కూడా తరలించుకువచ్చి పూర్వపు వేణుగోపాలస్వామి ఆలయాన్ని తిరిగి రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి వారిఆలయం పేరుతో గత జూన్ నెల 22వ తేదీన అత్యంత వైభవంగా, శాస్త్రయుక్తంగా పునః ప్రతిష్ఠ చేయుటలో పాల్గొన్న ఆ గ్రామ భక్త జనులకు గల భక్తి తత్పరతకు నివాళులర్పించాలి.

—చలాది పూర్ణచంద్రరావు

కిష్కింధకాండ

యామిజాల పద్మనాభస్వామి

47వ సర్గ

గుహాత్పవిచితా స్సర్వాః
త్యయాయాః పరికీర్తితాః
విచితాశ్చ మహాగుల్మా
లతావితత సంతతాః 12

నీవు చెప్పిన కొండ గుహాలన్నీ నిర్భయంగా పరీక్షగా చూశాము. పెద్ద పెద్ద పొదరిళ్ళు, తీగలతో ఏర్పడిన పొదలూ అరంగుళమైనా వదలక వెదికాము.

గుహాసేషున దేశేషు
దుర్గేషు విషమేషుచ
సత్త్వాన్యతి ప్రమాణాని
విచితాని హతానిచ
యేన్యైవ గుహానాదేశా
విచితాస్తే పునః పునః 13

వింధ్యా కట్టుదిట్టం కల దేశాలూ, కోటలూ, ప్రవేశించరాని తెన్నోన్నత ప్రదేశాలూ, ఒక్క మారుకాదు మళ్లీ మళ్లీ వెతికాము. అడ్డువచ్చిన క్రూర జంతువులను చీల్చి చెండాడి అవి ఉండే దుర్గమ స్థానాలను సట్టుగా అన్వేషించాము. నిరాశతో తిరిగి వచ్చాము.

ఉదారసత్త్వా ఖలునో మహాత్మా
సమ్మోదితీం ప్రదక్షతి వానరేంద్ర
దిశంతు యామేవ గతాతు సీతా
తామాస్థితో వాయుసుతో
హనుమాన్ 14

ఒక ఒక్కటే మా అభిప్రాయం. అనిపిలికి చాలిన శక్తియుక్తులూ, మతీ, గతీ శౌర్య ధైర్యాలూ కల వాయుపుత్రుడు హనుమంతుడు దక్షిణ దిక్కుకి వెళ్ళాడు. ఆ మహానుభావుడు సీతాదర్శనం చేసి అచల్ని కబురు చెప్పాడు. అమె ఆ దిక్కునందే ఎక్కడో ఒక యిక్కను ఉన్నది—సందేహం లేదు.

ఇది 47—వర్గ.

(సశేషం)

పవిత్రభూమి

ప్రత్యక్షపన్నులభారం తగ్గించేవిధంగా ప్రభుత్వం పరిశీలిస్తుందని అర్థికమంత్రి స్వయంగా చెప్పినప్పుడు ఎవరో మీవంటే ఒకరిద్దరు నిత్యశంతీయులతప్ప సంతోషించినవారు ఉండరు. పన్నుల భారంతో క్రుంగిపోతున్న జనసామాన్యానికి పురప్రతిపక్షాలు పలుకులు పన్నీటి జల్లులవలె ఉపశమనం కల్గిస్తాయంటే అతిశయోక్తి కిదుందని ? ప్రత్యక్ష పన్నులు తగ్గించాలనుకుంటున్నామంటే పరోక్ష పన్నులు పెరుగుతాయని అనవాత్యవర్యులు హెచ్చరిస్తున్నారని అంతరార్థాలు తీస్తున్నారు. మనమంతా మీద విధించేవి ప్రత్యక్షపన్నులు, వస్తువుల మీద వేసేవి పరోక్ష పన్నులు అని సూత్రంగా చెప్పుకుంటే అర్థికమంత్రిగారు మనుష్యులను విడిచిపెట్టి, వస్తువుల మీద పన్నులు పెంచాలనుకుంటున్నారంటే సంతోషించక తిగాలు పడి కూలబడిపోతారేమిటంటే ? మనుష్యుల మీద పన్నులు పెంచితే కాకిగోల పెడతారని తెలుసు కాబట్టి కుశాగ్రబుద్ధి అయిన మనఆర్థికశాస్త్రజ్ఞులు వారులేని వస్తువుల మీదనే పన్నులు పెంచజలవారు. చెప్పుచెప్పండి లక్షణాన్నిచెప్పండి లక్షణాదివారి తెలివితేటలు మరెవ్వరికీ అబ్బవు ! పన్నులు పెరిగేది ప్రాణంలేని వస్తువుల మీదనే అయినా, భారం మోయుబలిసి వచ్చేది అవస్తువులని వినియోగించుకునే జనమేనని, కనుక ప్రత్యక్షపన్నులలో జరిగే తగ్గింపు కన్నా పరోక్షపన్నుల హెచ్చింపు అధికమై జనం మరింత నలిగిపోతారనీ పణగుగుడు ప్రారంభించారు. అదాయం పన్ను, సంపదపన్ను, మరణ మంకంచంటి ప్రత్యక్షపన్నులు చెల్లించేవారి సంఖ్య తక్కువనీ, ఆ పన్నుల తగ్గింపువల్ల ప్రయోజనం పొందేవారు సంపన్నులు కాబట్టి వాస్తవానికి ఆ సహాయం వారికి కల్పించినవరంలేదనీ వితండవాదం చెయ్యకండి. జనసామాన్యానికి అవసరమయ్యే అగ్గిపుల్లలమొదలు కుట్టుకుచేగుడ్డలవరకు అడ్డమైనవరుకుల మీద ఖర్చుటికే విపరీతంగా పన్నులు విధిస్తున్నారనీ నీటిపై ఇంకా పన్నులు పెంచితే బీదబిక్కి మధ్య తరగతి ప్రజలు నడుంవిరిగి పోతుందనీ సానుభూతి ఒలకబోస్తున్నారు. ధనవంతులు పవిత్రం జనంకాదా? వారేమన్నా వాయుభుక్కులా ? వస్తువులపైన పన్నులు పెరిగితే వారు కూడా వాటిని వెల్లించవలసిందే కదా. కానివారు మీలాగ గొడవ పెడుతున్నారా ? వారికి కొనగోలు శక్తి అధికమనీ, పన్నులు పెంపకంవల్ల వినిమయ వస్తువుల ధరలు పెరిగినా వారికి చీమ కుట్టినట్లు అయినా ఉండదనీ మీరంటారని నాకుతెలుసు. పాలుపరి తలపరి ఆదాయం బహు తక్కువగా ఉన్న దేశంలో (ఇది రు 1379లని 1980 లెక్కలు తెల్పుతున్నాయి) లక్షలు సంపాదించేవారి మీద పన్నులు పెంచాలేగాని, పరోక్షపన్నులు ఎక్కువ చేయడం దారుణమని వాపోతున్నారు. రాజకీయ నాయకులకు ఎప్పుడూ ఎన్నికల మీదనే కన్నుఉంటుందనీ ఎన్నికల నిధులకు విరాళాలుఇచ్చేది సంపన్నులేగాని పేదలుకాదు కాబట్టి అధికారంలో ఉన్నవారు ఏ పదుపాయం కల్పించినా ఉన్నవారికే కల్పిస్తారనీ అభాండాలువేస్తున్నారు.

ప్రభుత్వ వ్యయం ఆంజనేయస్వామి తోకలాగ నానాటికీ పెరిగిపోతోందనీ ప్రజాధనం దుబారా అవుతోందనీ మీరాంటేఒప్పుకునేవారు ఎవరు? ఇంటిపెద్దదేశాన్ని పరిపాలించటం మాటలా ? ప్రభుత్వ యంత్రాంగం పరిమాణం ఇంటికు తగ్గట్టుగా ఉండకపోతే వ్యవహారం ఎలా నడుస్తుందని ఆలోచించరేమికర్మ. దూబరా అని గొడవ పెడతారేగాని, మంత్రులకు, అధికారులకు డాబు, దర్పం అవసరమని మీకుతోచదేమి? దేశంలో పేదరికాన్ని నిర్మూలించాలని కంకణంకట్టుకుని వీరు అభివృద్ధి కార్యక్రమాలను అమలుజరుపుతుంటే అనీతిపరులంగొండిజనం పెచ్చుమీరుతున్నాయని మీరుఅనవసరంగాఅల్లరి పెడుతున్నారు. బృహత్తరమైన ప్రణాళికద్వారా దేశం ఎంత అభివృద్ధిని సాధించిందో ఒక్కసారి కన్నా తెరవిమూస్తే,ఇలాంటి కువిమర్శకుపాల్పడరు.పన్నులు పెరగకూడదు.అభివృద్ధి కార్యక్రమాల మాత్రం అవులు జరగాలి అంటే అధికారంలో ఉన్నవారివద్ద మంత్రదండమేమైనా ఉన్నదనుకుంటున్నారా? అందుచేత అభివృద్ధిని కోరుకుంటున్న జనంపన్నుల పెంపకాన్నిహర్షించవలసిందేకాని, తెగనాడటం క్షమించరాని నేరం. ప్రత్యక్షపన్నులద్వారా వసూలుఅడికంటే పన్నులతో మైరం పెట్టుకుంటే కలిగేనష్టం అధికమని అభివృద్ధి కార్యక్రమాలకు కష్టం పేదలను ఉద్ధరించడమే కాబట్టి, ఆ కార్యక్రమాలఅమలుభారాన్నివారు వహించటమే న్యాయమనీ హేతుబద్ధమైనదృష్టితో ప్రభుత్వంవారు ప్రత్యక్షపన్నులుతగ్గించి,పరోక్షపన్నులు, పెంచాలని యోచిస్తున్నారని మీరు ఇప్పటికీ అర్థం చేసుకోలేకపోతే మీ మూర్కత్వాన్ని చూచి విస్తుపోవటంతప్పదేయగిలిగిందిలేదు. అయినా కొద్దిమంది అధికారులు, పంపన్నులు పాడుపు పాటించినంత మాత్రాన అభివృద్ధి కార్యక్రమాలపాలకు అవసరమైన పెట్టుబడిఎలాగూ సమకూరదు కాబట్టి ఆ పాడుపుఏదో జనసామాన్యమే అలవరచుకోవాలని నాయకులు చేసే ప్రబోధాలు మీ బుర్రకెక్కక పోవటం నిజంగా దురదృష్టకరం !

— వెం. రా.

పరిశీలన

వర్తమాన గాయకుడు బి. ఆర్థర్ పౌల్

"మనము సంగీతాన్ని లలిత-సినిగీతం అంటారని వేను అనుకుంటున్నాను. అది శాస్త్రీయసంగీతం కాకపోయినా అది లలిత సంగీతానికి కూడా ఒకపద్ధతి ఉన్నదనేఅర్థంలో అది కూడా శాస్త్రీయ సంగీతమే" అన్నారు బి.ఆర్థర్‌పౌల్ ఆయన పుట్టతిరిగినది. ది విశాఖపట్నం ప్రభుత్వ రంగాల శాఖలో ఉద్యోగిగా క్రమతరం పని చేస్తున్నారు. ఉద్యోగానికి ఎంచుకునే సందర్భంలో ఆయనచేత పాటలు కూడా పాడించారట. ఆ రోజులో ఆ పద్ధతిగాన్ని పౌల్ ఎన్యుకోవడం అర్హనైనదే అనేవారు. 1964 నుంచి ఆయన లలిత సంగీత పాటకచేరీలు నిర్వహించారు. లలిత సంగీత పాటకచేరీల వల్ల జరగుబాటు



వుండదని ఒక ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పారు. సినిమాపాటలు పాడకుండా జానపదగేయాలు, దేశ భక్తి గేయాలు ఆయన అధికంగా పాడుతున్నారుట. సినిమా పాటలు పాడకూడదని ఎందుకని అనుకుంటున్నారని ప్రశ్నించగా, "కొత్త పద్ధతిలో పాడాలని అన్నాడాయన. కీర్తి శేషుడు రేలంగిరామస్వామిగారివద్ద ఆయన శిక్షణ పొందారు. నాటకాలలో రకరకాల పాత్రలకుఆయన నేపథ్య గానం చేస్తూంటారు. పదిపదిహేనుపిరాణిక నాటకాలలో ఆయన నటించాడు.ప్రభుత్వం ప్రతిపాదించే అభివృద్ధి పథకాలు ఇతివృత్తంగా ఆయన కథలు వ్రాస్తూంటాడు. ఆంధ్రప్రదేశ్, "తెరాజు", "గ్రామవాణి" ప్రతికలలో ఆయన రచనలు ప్రచురితమయ్యాయి. ఆయన రేడియో ఆర్టిస్ట్ కూడా. తన దేశభక్తి గేయాలు గ్రామీణ యువకులలో చైతన్యం కలగడానికి కొంత దోహద పడుతున్నాయని ఆయన అనుకుంటున్నారుట.

— వి. ఎస్. అవధాని.

కేశవర్ధిని లాంటివి రానుకో !

ఢిల్లీ జీన్స్ కాలేజీ వార్షికోత్సవాలలో లెక్చరరుగా పని చేస్తున్న అవివాహిత సరదాకు తన జుట్టు బాబ్ చేయించుకున్నదట. అవివాహిత పిక్కు కులుపుట. ఈ కాలు ఆచార ధిక్కారణ కింద ఆమె పనిని జమ కట్టి ఆ కాలేజి ప్రిన్సిపాలామెను వోమగాడు తలపై పెంపు తీసుకుని, జుట్టు పెరిగాక రమ్మనిమన్నారట. జీన్స్ కాలేజీ చెయిర్మన్ యితే ఇది విని గుగ్గిలంచేసిన అగ్గిలా ఎగిరిపడి, ఆమెను ఉద్యోగం నుంచి తొలగించుమంటే ఆ పనికి రాలొప్పదని ప్రిన్సిపాల్ గారు నర్మిచెప్పారట—మూడ్రోజుల్లో పని రావాల్సినంత రాకపోతే ?

ఉన రాష్ట్రపతి సర్వ మత సామరస్యాన్ని మరించి చెప్పా, తన కుటుంబాన్ని అంతకు ఉదహరిస్తూ, తన సోదరులలో ఒకరు ముస్లిం అమ్మాయిని, మరొకరు పార్సి అమ్మాయిని, తాను హిందూ స్త్రీని పెళ్లి చేసుకున్నట్టు పెళ్లడించి, అంతతో ఆగక తన కొడుకు క్రిస్టియన్ అమ్మాయిని పెళ్లాడినట్టు తాలా ప్రకటించారట— భళా

మీపనివాడిదనం మీపాలిట భాగ్యచక్రం



మీ చేతిలో పనివాడిదనం ఉంది.

మీరు కమ్మరి, వడ్రంగి, ఎలక్ట్రిషియన్, ప్లంబర్, పాదరక్షలుకుట్టేవారు, వృత్తి కళ నేర్చినవారు, వీటిలో ఎవరైనా కావచ్చు.

మీరు సొంతంగా ఓ చిన్న వ్యాపారం పెట్టుకోగలితే బాగుండచ్చు...కాని మీ సధకాలకు అవసరమయ్యే సాధనసంపత్తులు కావలసినంతగా మీ దగ్గర లేకపోవచ్చు.

మీకు సహాయపడటానికి మేం సంసిద్ధం

పబ్లిక్ సెక్టర్ బ్యాంక్ మీకు సహాయం చెయ్యగలదు.

మీరు పెట్టుకోబోయే వ్యాపారానికి అవసరమయ్యే సాధనాల్నీ, ముడిసరుకునూ కొనుక్కోడంకోసం ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది.

మీకు అతి దగ్గరలోగల పబ్లిక్ సెక్టర్ బ్యాంక్ శాఖను సందర్శించవలసిన సమయం నిజానికి యిదే.

ప్రభుత్వ యాజమాన్య బ్యాంకులు

-మీ దైనందిన జీవితంలో ఎడతెగని బంధం, అనుక్షణం.

జాయింట్ పబ్లిసిటీ కమిటి
ప్రభుత్వ యాజమాన్య బ్యాంకులు

మెంబర్ బ్యాంకులు అలహాబాద్ బ్యాంక్ ● ఆంధ్రా బ్యాంక్ ● బ్యాంక్ ఆఫ్ బరోడా ● బ్యాంక్ ఆఫ్ ఇండియా ● బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ● కెనరా బ్యాంక్ ● సిండికేట్ బ్యాంక్ ● కార్పొరేషన్ బ్యాంక్ ● దేనా బ్యాంక్ ● ఇండియన్ బ్యాంక్ ● ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ ● న్యూ బ్యాంక్ ఆఫ్ ఇండియా ● పంజాబ్ నేషనల్ బ్యాంక్ ● పంజాబ్ & సింధ్ బ్యాంక్ ● స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ● స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికానేర్ & జైపూర్ ● స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ● స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్ ● స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్ ● స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా ● స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర ● స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావన్‌కూర్ ● సిండికేట్ బ్యాంక్ ● యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ● యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ ● యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ● విజయ బ్యాంక్

Imageads-JPC-81429 7

పజిల్

17-12-1981 గురువారం

శక సం. 1903 దుర్మతి సం-26

* మేషం : శ్రమకు తగిన ఫలితం, ప్రశంసలతో ఆదాయం, ఆశించిన విధంగా పదోన్నతి, కొందరకు, క్రీడారంగము వారికు, రాజకీయంగా కొందరకు ప్రాధాన్యం చేకూరగల దినం.
* వృషభం : ఆనందం, కుటుంబంలో సంతోషం, సంతాపం మూలాన చక్కని సలహాలు, వ్యాపారం చేసేవారైతే, ఆశించిన విజయానుకూలత సంభవం.
* మిథునం : మీకున్నబలం, అధికారుల ప్రోత్సాహం, రావలసిన పైకం సాయంకాలానికు చేతికందే మార్గం, ఒకానొక విధంగా కార్యాలలో అనుకూలత సాధింపగలవారు.
* కర్కాటకం : మేలైన పరిస్థితి, నిరాశయమూ లాభ లబ్ధి, నెరవేరదేమో! అనుకున్న వ్యవహారం శుభంగా పరిణమించుట, రాజకీయంగా మేలు సంభవించుట సంభవం. ఆరోగ్యలోపం లేదు.
* కన్య : నాలుగువిధాలా మేలు జరగటం, అయినవారి సంబంధం సానుకూలపడే మార్గం లేకపోలేదు. ఏదైనా మాతనోద్యోగం సత్ఫలదాయకంగా నున్నది.
* తుల : విద్యార్జనా విధానంలో ప్రగతికి సమయమే. మీతో సహకరించే వారుంటారని గమనించాలి. ఒకానొక విషయంలో సాయంకాలానికి మీకు మే సంభవం.
* వృశ్చికం : అనుకోకుండా ఒకానొక వ్యవహారంలో మీకు సర్వాను కూలత సంభవం. మీ అభీష్టం నెరవేరేదినం వాపారమే మరు చేసేవారైతే అనేక విధాల మేలు సేకూరగల దినం.
* ధనుస్సు : రచనా విధానం సానుకూలత నందగలదు. 'ఆకాశవాణి' లాంటి సంస్థలలో అనుకూల వాతావరణం సమకూరుతుంది. ఆరోగ్యలోపం లేదుగాన శ్రమించి జాగరూకతతో మేలు కోరుతారు.
* మకరం : మీరుచేసే పనితో ధనాదాయమున్నదనీ, మీకు సాహిత్యరంగంలో అవకాశం ఏర్పడగలదనీ, మీ శ్రద్ధాసక్తులు అవసర ఒకానొక వ్యవహారం మరకరంగా నెరవేరగలదని గ్రహించాలి.
* కుంభం : విద్యార్థులకు మూతబడిన కాళాశాలలు, రంగస్థలనటులకు, అవార్డులు, చిత్రరంగ కథనంలో లబ్ధి, చేకూరటం, రచయితలకు అనుకోని అవకాశాలు లభించగలవు.
* మీనం : వ్యాపారం చేసేవారైనా, వ్యవహారం ఏదైనా పరిష్కారంలో జరుగవలసిన పనులు, కోర్టు వ్యవహారం ఏదైనా ఉంటే ఏలాంటి తొందరపడకుండబోతనీ గ్రహించాలి. శ్రమించాలి.

విద్వాన్ కోటసత్యనారాయణశాస్త్రి

మా ఊరి సమస్య

(ఈ క్రింది మావూరి సమస్య పంపిన వారందరికీ ఒకవేళ రోజూ పాటు 'ఆంధ్రపత్రిక' పంపుతాము. రాష్ట్రాన్నిబట్టి విజయవాడ, హైదరాబాద్ టిడిపిన్‌లలో ఏదో ఒకటి పంపుతాము. ఈసమస్య పోస్టు కార్డులపై మాత్రమే వ్రాసి పంపాలి.

పూడూర్

మా ఊరిలో ఆడవారికి పాయఖానా సదుపాయం లేదు:

జోషి యశోదకృష్ణాచార్, పూడూర్, గద్వాల తాలూకా (మ. వ.)

కామనూరు

మా ఊరివద్ద కుందూ నదిమీద వంతెన నని మొదలుపెట్టారు. పది సంవత్సరాలయినా పూర్తి కాలేదు.

నంద్యాల కళ్ళ యిరెడ్డి, కామనూరు, పొద్దుటూరు తాలూకా (కడప)

గుంటుపల్లి

2000 జనాభాకల మా ఊరిలో గ్రంథాలయం లేదు.

పాలకోడేటి సత్యనారాయణమూర్తి, పిన్నబోయిన గోపాలంగారి ఇంటిముందు, గుంటుపల్లి, విజయవాడ తాలూకా, (కృష్ణా)



1. పరకుబుంగోటిని రూపరేఖలు పుటు సంధంలో పద్మ [illegible]
2. వర్ణాంతర వివాహాలు : జాతి సమైక్యతకు చిహ్నాలు. వీటిని సంఘంలో ప్రోత్సహించాలి.
3. ప్రేమ వివాహాలు : ముగ్ధచిత్తులగా దాలను పర్యవసాన పోతే ఇవి విఫలం కావు.
4. నేటి సినిమాలు: విద్యార్థులను పెడత్రోవ పట్టించేవి మార్గాలు.
5. నా అభిమాన నటి: జయసుధ.
6. నా అభిమాన నటుడు: చంద్రమోహన్.
7. దేవుడు : ఉన్నాడు, లేడు అని చెప్పలేము. కాని దైవ సన్నిధిలో మనకు ఎక్కడా కొరత లేని ప్రశాంతత లభించును.
8. మన సవలలు: ప్రస్తుతం సవలలు కాలక్షేపానికి పనికొచ్చుతున్నవి.
9. నా అభిమాన రచయిత: శ్రీరంగనా

ఉద్యోగాలవిషయంలో అంధులకు సహాయం: ప్రధాని వాగ్దానం

న్యూఢిల్లీ, డిసెంబరు 16 : వివిధ రాష్ట్రాలలో ఉద్యోగాల విషయంలో అంధులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి జాతీయ అంధుల సంఘం ప్రతినిధి వర్గం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి తెలియ జేశారు.

వివిధ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలలో 3400 మంది అంధులు ఉద్యోగార్థులమని పేరును నమోదు చేయించుకొని వుండగా, సుమారు 400 మందికి ఉద్యోగాలను కల్పించారనీ, సంఘ ప్రధాన కార్యదర్శి, ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ రాంగ్లీ తెలియజేశారు.

అనేకాభరులలోగా రాష్ట్ర ముఖ్యమంత్రులకు, కేంద్ర పాలిత ప్రాంత అధికారులకు, మిగిలిన అంధులకు ఉద్యోగాలను ఇవ్వాల్సిందిగా ఆదేశాలను జారీచేయవల్సిందిగా ప్రతినిధి వర్గం ప్రధానిని కోరింది.

ఈ సందర్భంలో అత్యవసర చర్యలు కైకొనాలనీ, ఆదేశాలు జారీ చేయాలనీ ప్రదేశాధ్యక్షులకు ప్రధాని ప్రధానిని కోరారు. అందేగాక నిరుద్యోగ ప్రభుత్వంలో సమకూర్చుకోవడానికి అమె అంధులను కోరారు. (హి. స.)

ఇజ్రేల్ చర్య మళ్లీ సైనిక సంఘర్షణకు దారి తీస్తుందా?

సికసిదా, డిసెంబరు 16: గోలాన్ హైట్స్‌ను ఇజ్రేల్ ఆక్రమించడంతో పశ్చిమాసియాలో కొత్తగా సైనిక సంఘర్షణ ఏర్పడే ప్రమాదం ఏర్పడిందని ఇక్కడి పరిశీలకులు పేర్కొన్నారు.

ఈ ఆక్రమణ చర్యతో ఇజ్రేల్ ప్రధాని బెగిన్ నిర్ణయం తీసుకోడానికి మూలకారణాలను పరిశీలకులు పేర్కొంటున్నారు. ఎమెరికా వ్యతిరేకిస్తున్నప్పటికీ ఫీనీషియా పూర్తిగా బలపరుస్తుందనుకుని, ఇజ్రేల్ ఆక్రమణ ఎమెరికా ప్రజలకు ఆగ్రహం కల్గించిందని శ్రీ బెగిన్ భావించడం సీరియస్ సంచలన ఇజ్రేల్ ఆధిపత్యం నిర్మించడానికి ఈ చర్య దోహదం చేస్తుందని, ఇజ్రేల్‌కు తాము కూడా ఆదేశగానే సహకారం చెస్తామనీ సిరియా రక్షణ మంత్రి ముస్తఫా ప్రకటించారు.

ఇజ్రేల్‌పై ఆంక్షలు విధించకుండా గోలాన్ ఆక్రమణను ఖండించి భద్రతా మండలి తీర్మానానికి అమెరికా ఆమోదం లభించగా వాటి రద్దుకుగాను వాషింగ్టన్‌లోని విదేశాంగ శాఖ అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఈ చర్యల్ని కాంగ్రేస్ సంప్రతింపులు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉన్నదని వీరు భావిస్తున్నారు.

ఇజ్రేల్ చర్య ఆక్రమణ కలిగించినప్పటికీ ఈజిప్టు, ఇజ్రేల్ మధ్య ఉన్నత స్థాయి చర్యలు నిన్న మామూలుగానే జరిగాయి.

సిరియా: చారిత్ర గోలాన్ హైట్స్‌ను ఇజ్రేల్ ఆక్రమించడాన్ని ఖండిస్తూ, దీనిని ప్రమాదకరమయిన చర్యగా అభివర్ణించింది.

కౌన్సిల్ ఎన్నికలలో అధికార యంత్రాంగం దుర్వినియోగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 16 : స్థానిక సంస్థల నియోజక వర్గాల మండల పరిషత్‌లలో జరుగుతున్న ఎన్నికలకు, పాలకపక్షం, అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నదని, భారతీయ జనతాపార్టీ నాయకుడు శ్రీ ఎం. వెంకయ్య నాయుడు ఆరోపించారు.

శ్రీ వెంకయ్య నాయుడు బుధవారం ఉదయం ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఈ ఎన్నికల సందర్భంగా అభ్యర్థుల విజయం పొందడానికి అవసరమైన ముఖ్యమంత్రి తమ మంత్రివర్గ సహచరులకు ఆజ్ఞలిచ్చారని చెప్పారు. దానితో అమంత్రులు జనవాయిలీ సమితుల అధ్యక్షులను బెదిరిస్తున్నారని, ప్రతిపక్ష సమితిలో కాంగ్రెస్ (ఐ) అభ్యర్థులకు మెజారిటీ రాకపోతే అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరవుతాయని అడిగిస్తున్నారని శ్రీ వెంకయ్య నాయుడు అన్నారు. కాంగ్రెస్ (ఐ) అభ్యర్థులను గెలిపించకపోతే అయా మంత్రులపై కూడా సర్వ సైకోంటామని ముఖ్యమంత్రి బెదిరించడం అధికార దుర్వినియోగం కాదా అని శ్రీ నాయుడు ప్రశ్నించారు.

ఇప్పుడు మంత్రులందరూ ఎన్నికల ప్రచారంలో మునిగున్నప్పటికీ, వారు ప్రభుత్వ వాహనాలు, టెలిఫోన్లు, అతిథి గృహాలు ఇందుకు వాడుకుంటున్నారని 90 శాతం మంది మంత్రులు సమావేశానికి హాజరు కావడం లేదని శ్రీ వెంకయ్య నాయుడు ఆరోపించారు.

రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా తమ వ్యూహం తయారు చేయడానికి ముఖ్యమంత్రి తమ నివాసంలో సమావేశం ఏర్పాటు చేశారని, మంత్రులను, జిల్లా పరిషత్ అధ్యక్షులను, కార్యకర్తలను అప్పగించారని. అప్పగింతలకోసం ముఖ్యమంత్రి కార్యాలయం టెలిఫోన్ ఉపయోగించారని, ఇప్పుడు వారికి కార్యభారాన్ని విభజిస్తారని శ్రీ వెంకయ్య నాయుడు అన్నారు.

రెవెన్యూ మంత్రి శ్రీ ఎస్. జంగారెడ్డి నెల్లూరులో ఉప సంహరణ గెలుపు ముగిశాక ఇద్దరు అభ్యర్థులు శ్రీ సాదూరి, శ్రీరంగారెడ్డి, శ్రీ నాగిరెడ్డి అభ్యర్థిత్వాలను ఉపసంహరింపచేయడంలో కలెక్టర్‌పై బలిదీ తెచ్చారని వీరి ఉపసంహరణలకు సాయంత్రం 3 గంటలు గాక, 5—30 గంటలు 6 గంటల మధ్య ఉప సంహరించుకున్నారని శ్రీ వెంకయ్య నాయుడు వెల్లడించారు.

శ్రీ జంగారెడ్డి రెవెన్యూమంత్రి పదవి వల్లనే అయన కలెక్టర్‌పై ఒత్తిడి తెగలిగారని శ్రీ నాయుడు అన్నారు. అలాగే మధ్యాహ్నం 3 గంటలకు అభ్యర్థుల తుది జాబితా కోసం వెడితే కలెక్టర్ బాబువారికి తెలియ లేదని, తాము కూడా ప్రయత్నించామని, మరుసటి రోజు 7 గంటలకు తుది జాబితా ప్రకటించబడిందని శ్రీ వెంకయ్య నాయుడు చెప్పారు. ఈ నెలలోపు తాము రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసినట్లుకి ఇప్పటి వరకూ ఎట్టిచర్యా తీసుకోలేదని శ్రీ నాయుడు విమర్శించారు. ఇది అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడం కాదా అని అయన ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి పార్టీ సమావేశాలలో తీసుకోకుండా వున్నారని. ప్రతిపక్ష నాయకులతో సంప్రదించకుండానే ప్రతిపక్ష నాయకులతో సమావేశాన్ని వాయిదా వేశారని అయన నిమ్మళించారు. జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం నిర్వహించే రాష్ట్ర స్థాయి సమన్వయ సంఘ సమావేశాన్ని ఇప్పటికీ అయిదుసార్లు వాయిదా వేశారని శ్రీ వెంకయ్య నాయుడు చెప్పారు.

ఉపాధి కార్యక్రమం నిర్వహించే సంఘం సమావేశాన్ని ఇన్నిసార్లు వాయిదా వేయడం వల్ల, ముఖ్యమంత్రికి ప్రజల సమస్యల కంటే పార్టీ సమస్యలే ముఖ్యమనడానికి తార్కాణమని శ్రీ వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి వైఖరి ఖండన

రాష్ట్రంలో ప్రతిపక్షంలేదని దానిముఖ్యమంత్రి చేసే వాదాన్ని శ్రీ వెంకయ్య నాయుడు ఖండించారు. శ్రీ అంజయ్య ముఖ్యమంత్రిగా నిర్వహించిన 6 శాసన సభ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ) పార్టీకి 1,85,293 వోట్లు రాగా, కాంగ్రెస్ (ఐ) పార్టీకి వ్యతిరేకంగా 1,98,526 వోట్లు వచ్చాయని శ్రీ వెంకయ్య నాయుడు చెప్పారు. విశాఖపట్నం, విజయవాడ నగర పాలక సంఘాల ఎన్నికలలో ప్రతిపక్షాలకు కాంగ్రెస్ (ఐ) పార్టీకంటె 1,54,వేల వోట్లు అధికంగా వచ్చాయనే అయన అన్నారు. ప్రతిపక్షాలు ఐక్యమవగా, ఆయన, పాలకులు లేకుండా బాగా వోట్లు రాలేవు అయన అన్నారు.

రాష్ట్రంలో వివిధ ఫ్యాక్టరీ కార్మిక సంఘాలన్నీ ప్రతిపక్షాలదే పైచేయిగా వుండనే నిదర్శనాన్ని శ్రీ నాయుడు ముఖ్యమంత్రికి గుర్తు చేశారు. ఆలాగే ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘాలకు ప్రతిపక్షాలు బాధ్యతవహించారు ఎన్నికైనవారని అయన చెప్పారు. ముగ్గురు జిల్లా పరిషత్ అధ్యక్షులు సమితి అధ్యక్ష పదవులకు రాజీనామా చేయగా, అవి ప్రతిపక్షాల హస్తగతం అయినాయని అయనన్నారు. కావున ప్రతిపక్షం ఏదీ లేదని ముఖ్యమంత్రి ఎలా చెప్పగలరని శ్రీ నాయుడు అడిగారు. ప్రతిపక్షాలు రోజు రోజుకు బలపడుతున్నాయని, యువకులు, రైతులు, మహిళలు, ప్రతిపక్షాలను బలపరుస్తున్నారని, 1982 మార్చిలో కనుక శాసన సభకు ఎన్నికలు జరిగితే, ప్రతిపక్షాలు కాంగ్రెస్ (ఐ) కంటే అధికస్థానాలు చేజిక్కించుకుంటాయని శ్రీ వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

ప్రతిపక్షాలు, పత్రికలపై ముఖ్యమంత్రిచేసే వాఖ్యలను బి. జె. పి. నిర్ణయిస్తుందని అయన అన్నారు. ముఖ్యమంత్రి, పి. సి. సి. (ఐ) అధ్యక్షుడు ప్రజా శిక్షణ గురించి పదే పదే మాట్లాడుతున్నారని, ఇప్పుడు కాంగ్రెస్ (ఐ) పార్టీ ప్రజా శిక్షణా రాహిత్యంతో మునిగిపోతోందని, ఏడాదిపాటు ప్రజాశిక్షణ అమలు చేస్తే కాంగ్రెస్ (ఐ) పార్టీయే వుండదని శ్రీ వెంకయ్య నాయుడు ఎద్దేశించారు. ముఖ్యమంత్రి ఇచ్చే 'స్టాట్ హాస్టర్' అని అయన మంత్రివర్గ సభ్యులు అయన వ్యాఖ్యాన్ని అనుసరిస్తున్న 'స్టాట్ హాస్టర్స్' అని శ్రీ వెంకయ్య నాయుడు విమర్శించారు.

కాంగ్రెస్ (ఐ) వారు అల్లర్ల ప్రబోధంతో వోటు చేయాలనే వారిపై మరు క్రమ శిక్షణ చర్య గైకొనలేని శ్రీ వెంకయ్య నాయుడు చురకలు వేశారు. మండల ఎన్నికలలో ప్రతిపక్షాలు అన్నీ కాంగ్రెస్ (ఐ) అభ్యర్థులకు వ్యతిరేకంగా వోటు చేయాలని అయన పిలుపు నిచ్చారు.

జైపాల్ రెడ్డి వైఖరి: ప్రభాకర రెడ్డి విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 16 : జనతా పార్టీ నాయకుడు శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి వైఖరిని, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి శాసనమండలికి డిటిపెంటెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. శ్రీ ప్రభాకర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని జనతా పార్టీ మొట్టమొదట బలపరచింది. జనతా పార్టీ చేసిన అక్కడ కాంగ్రెస్ తిరుగుబాటుదారు శ్రీ కె. రామిరెడ్డిని బలపరుస్తున్నది.

శ్రీ ప్రభాకర్ రెడ్డి పరకాలబాద్ పంచాయితీ సమితి అధ్యక్షుడు. అయన్ను భారతీయ జనతాపార్టీ సి. పి. ఎం. బలపరుస్తున్నాయి. తాము మొట్టమొదటి ప్రతి పక్షాలను బలపరుస్తూ వచ్చామని శ్రీ జైపాల్ రెడ్డి దొరలే ప్రతి పక్షాల విజయానికి తోడ్పడుతుందని, శ్రీ ప్రభాకర్ రెడ్డి అన్నారు. జనతా పార్టీ నిర్ణయించినట్లు శ్రీ ప్రభాకర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడుగా వున్నారు. పార్టీ చీటిక అభ్యర్థుల ఇండిపెండెంట్‌గా వుంటున్నారు

